నేటి దినపత్రిక
సూర్య
కర్నూలు | నంద్యాల
సోమవారం | 30 అక్టోబర్ 2023 పేజీలు 8

# మహానందిలో ఎలుగుబంటి హల్‌చల్


ఎలుగుబంటి

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది క్షేత్రాన్ని పరిసర ప్రాంతాలను ఎలుగుబంట్లు వదలడం లేదు. గత కొద్దిరోజులుగా ఎలుగుబంట్లు మహానంది ప్రాంతాల్లో హల్‌చల్ రేపుతున్నాయి. తాజాగా ఆదివారం తెల్లవారుజామున మహానంది క్షేత్రంలోని దుకాణాల సముదాయం పరిసర ప్రాంతాలలో తెల్లవారుజామున హల్‌చల్ సృష్టించింది. విధి నిర్వహణలో భాగంగా సిబ్బంది కాంప్లెక్స్‌ను శుభ్రపరచేందుకు వెళ్లగా ఎలుగుబంటి తిరుగుతూ కనిపించింది. ప్రజలు భయభ్రాంతులకు గురై కేకలు వేయడంతో అడవిలోకి వెళ్లినట్లు స్థానికులు పేర్కొన్నారు. ఇటీవల కాలంలో ఒకసారి దేవస్థానం కాలని, ఈశ్వర్‌నగర్ కాలనీలలో సంచరించడంతో అటవీ అధికారులు చాకచక్యంగా పట్టుకొని అడవిలో వదిలిపెట్టారు. కొద్దిరోజులకే మహానంది క్షేత్ర పరిధిలోని విద్యుత్ సబ్‌స్టేషన్ పక్కన పాత వివేకానంద స్కూల్ ప్రాంగణంలో మూడు రోజులపాటు సంచరించింది. తాజాగా మహానంది క్షేత్ర పరిధిలోని షాపింగ్ కాంప్లెక్స్‌లో మిగతా 2లో


చెరువు వద్ద బారులు తీరిన వాహనాలు

# ఎర్రమట్టిపై మట్టి మాఫియా


మట్టిని తరలించుకొని పోయేందుకు సిద్ధంగా ఉన్న వాహనం

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** జిల్లా కేంద్రానికి అనుకొని ఉన్న మహానంది మండలంలో ఎర్రమట్టిపై మట్టి మాఫియా కన్నెసింది. ఎన్నికలు సమీపిస్తుండటంతో ప్రతిపక్ష పార్టీ వైసీపీ మిగతా 2లో

- టీడీపీ వర్సెస్ వైసీపీ
- తాలేందుకు వైసీపీ కాపు
- అడ్డుకునేందుకు టీడీపీ మకాం

# గోల్‌మాల్ గోవిందం..

- 4 వేలు సిమెంట్ బస్తాలు మాయం
- రూ.12 లక్షల దాకా స్వాహా
- ప్రభుత్వం సరఫరాను అమ్ముకొని బదిలీపై వెళ్లిన అధికారి
- సిమెంట్ బిల్లు పట్టుకొని బిల్లు మంజూరు చేస్తున్న ప్రభుత్వం
- లబోదిబోమంటున్న కాంట్రాక్టులు



**దేవనకొండ, మేజర్‌న్యూస్ :** సంపాదించుకోవాలంటే ఎక్కడైతేనేముంది అది ప్రభుత్వానికి సంబంధించినదా ప్రైవేట్ వ్యక్తులదా అనేది అనవసరముకుంటారు కొందరు మోసగాళ్లు ఇలాంటివి అదుపు చేసేందుకు ప్రభుత్వం ఎన్ని టెక్నాలజీలను ఉపయోగించినా అక్కడివి ఇక్కడికి ఇక్కడివి అక్కడికి గోల్‌మాల్ చేస్తూ ప్రభుత్వాన్ని సైతం మోసం చేస్తుంటారు కొందరు గోల్‌మాల్ గోవిందం లాంటి వాళ్లు. ఇలాంటి సంఘటనే దేవనకొండ మండలంలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన గత పంచాయతీ రాజ్ శాఖ మండల అధికారి ప్రవర్థన. రాష్ట్ర ప్రభుత్వం ఆయా గ్రామాలలో ప్రభుత్వ భవణాలైన సచివాలయం,రైతు బరోసా, హెల్త్ సెంటర్లుకు మంజూరు చేసిన సిమెంటును తన వ్యక్తిగత ఆస్తిగా చేసుకొని ఒకరికి మంజూరు చేసిన సిమెంటును మరొకరికి పంపిణీ చేసినట్లు రికార్డులో చూపుతూ దేవనకొండ సచివాలయం-1కు సంబంధించి 1420 బస్తాలు, అలారుదిన్నె-1080, తెర్నేకల్-840, వెలమకూరు-500, పల్లెదొడ్డి-540 మొత్తం దాదాపు 4,380 సిమెంటు బస్తాలను అమ్ముకొని గోల్‌మాల్ చేశాడు. అయితే దొంగతనం మిగతా 2లో



## బాలికల వసతి గృహంలో
# దాహం.. దాహం...

- నీటి కోసం బాలికలకు కష్టాలు తప్పవు
- దాహం తీరాలంటే బిందె మోయాలి
- వసతి గృహంలో నీటి కొరత
- అధికారుల నిర్లక్ష్యం... విద్యార్థుల సమస్యలు గాలికి...


బిందేలతో నీటిని తీసుకొస్తున్న బాలికలు

**ఆస్పరి, మేజర్‌న్యూస్ :** మానవ సమాజంలో నీటికి ఉన్న విలువ వాటిప్రాధాన్యత వెల కట్టలేనిది. ముఖ్యంగా శరీరానికి నీరు చాలా అవసరం.ఒక పూట అన్నం లేకుండా ఉండగలం... కానీ తాగడానికి తాగునీరు లేకుండా ఒక క్షణం కూడ ఉండడానికి సాధ్యం పడదు. పెద్దవారైతే ఎంత దూరంనుంచైనా నీటిబిందేను మోసి దాహార్తిని తీర్చుకుంటారు. మరీ పసి పిల్లలకు చక్కగా విద్యాబుద్ధులు నేర్చుకోవడానికి వచ్చిన బాలికలకు ఇదేమి కర్మ. బాలికలు వారి నీటి దాహం తీరాలన్న గొంతులోకి నీరు దిగాలన్న నీటి బిందేలు మోయాల్సిందే. వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రమైన ఆస్పరిలో ప్రభుత్వ బాలికల వసతి గృహం కలదు. ఈ వసతి గృహంలో 3వ తరగతి నుండి 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఉన్నారు. మొత్తం 100మంది బాలికలు వసతి గృహంలో విద్యాబుద్ధులు నేర్చుకుంటున్నారు. ప్రభుత్వం అన్ని సౌకర్యాలతో మిగతా 2లో

## జగనాసురుడికి
# కళ్ళు తెరిపిద్దాం

- కళ్లకు నల్లగంతలతో టిడిపి శ్రేణుల నిరసన

**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న జగనాసురుడికి కళ్ళు తెరిపిద్దామని టిడిపి నాయకులు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఆదేశాల మేరకు జగనాసుర చీకటి పాలనకు వ్యతిరేకంగా చంద్రబాబు నాయుడు కి మద్దతుగా కర్నూలు నగర పార్టీ అధ్యక్షులు నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయం ఎదుట అరాచక పాలన సాగిస్తున్న జగనాసురుడికి కళ్ళు తెలిపిద్దాం అంటూ కళ్ళకు నల్ల గంతలు కట్టుకొని నిజం గెలవాలి అని నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి ఎర్రసాని నాగేశ్వరరావు యాదవ్ పాల్గొని మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్ట్ చేసి 50 రోజులుగా జైలులో పెట్టడం మిగతా 2లో



సూర్య

సోమవారం | 30 అక్టోబర్ 2023

# గోల్‌మాల్ గోవిందం..

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నాళ్లకైనా దాగదనే సామెతను మరచిన ఆ అధికారి భాగోతం ఎట్టకేలకు కాస్త ఆలస్యంగానైనా బయటపడింది. ప్రస్తుత కాంట్రాక్టర్లుకు ప్రభుత్వం మంజూరు చేసిన బిల్లులో సిమెంటు బిల్లు పట్టుకొని మంజూరు చేయడంతో కాంట్రాక్టుర్లు ఖంగు తిన్నారు.గతంలో తాము చేసిన పనులకు సంబంధించిన సిమెంటు పూర్తిగా ఇవ్వకపోయినా ఆ అధికారి ఇచ్చినట్లు రికార్డులో పొందుపరచడంతో చాలా మంది కాంట్రాక్టర్లు తీవ్ర నష్టాలకు గురవుతున్నట్లు తెలుస్తోంది.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వం సిమెంటును మాత్రమే మంజూరు చేస్తుందని తెలుసుకున్న కాంట్రాక్టర్లు వారికి జరిగిన అన్యాయంపై ప్రస్తుత పంచాయతీ రాజ్ డిఇ శ్రీరాములును ఆశ్రయించారు.విషయం తెలుకున్న ఆయన రికార్డులను పరిశీలించి ఇందులో గోల్‌మాల్ అంతా గత పంచాయతీ అధికారి చేసిన ఘనతేనని తెలుకొని ఈ విషయాన్ని జిల్లా అధికారులు దృష్టికి తీసుకెళ్లడంతో జిల్లా అధికారులు పరిశీలించి తమ సిబ్బంది గుట్టును బయటపడకుండా సమస్యను సున్నితంగా పరిష్కరించేందుకు నాటి రికార్డులను తీసుకురావాలని గత పంచాయతీ అధికారికి ఆదేశించినట్లు తెలుస్తోంది.

**1200 బస్తాలు సిమెంటు నాకు అందలేదు**
**: కాంట్రాక్టర్ మల్లయ్య**



దేవనకొండ మండల ఫరిదిలోని అలారుదిన్నె గ్రామంలో రైతు భరోసా కేంద్రానికి 1200 భస్తాల సిమెంటు మంజూరు చేసినట్లు అధికారులు చెబుతున్నారని అయితే నాకు ఒక బస్తా కూడ అందలేదని కాంట్రాక్టర్ మల్మయ్య తెలిపారు.అలాగే హెల్త్ సెటర్‌కు కూడ 1000 బస్తాలు అవసరం కాగా కేవలం 400 బస్తాలు మాత్రమే మంజూరు చేశారు.600 బస్తాల సిమెంటు తన సొంత డబ్బుతో తీసుకోవడం జరిగిందన్నారు.ప్రభుత్వం మంజూరు చేస్తున్న బిల్లులో సిమెంటు బిల్లును పట్టుకొని ఇవ్వడం జరుగుతుందని అలాంటప్పుడు నాకు అందని 1200 బస్తాలు మరియు నేను తీసుకున్న 600 బస్తాలు మొత్తం 1800 బస్తాలకు 5 లక్షలు పైగా అవుతుందని ప్రభుత్వ అధికారులే మమ్ములను ఇలా మోసం చేస్తే మేమెవ్వరికి చెప్పుకోవాలని ఆవేదనను వ్యక్తం చేశారు.ప్రస్తుతం చేసిన పనులకు బిల్లులు పూర్తిగా రాకపోవడంతో అప్పులు చేసుకొని నిర్మాణాలు చేపడుతున్నామని ఇలాంటి సందర్భంలో అధికారులు ఇలా చేయడం దుర్మార్గమైన చర్య అని మండి పడ్డారు.జిల్లా అధికారులు చొరవ తీసుకొని మాకు న్యాయం చేయాలని కోరారు.

**600 బస్తాలు నాకు అందలేదు:**
**కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ**



నా స్వగ్రామం పల్లెదొడ్డి కావడంతో గ్రామ అభివృద్ధికి నా సొంత భూమిని 7 సెంట్లు సచివాలయ భవణ నిర్మాణానికి ఇవ్వడం జరిగిందని కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ తెలిపారు.అయితే నాకు 600 బస్తాల బిల్లు అందలేదు.కానీ అధికారులు నాకు పంపిణీ చేసినట్లు చెబుతున్నారు.కాబట్టి ఇంత వరకు సచివాలయం ప్రారంభానికి నేను ఒప్పుకోవడం లేదన్నారు. మండలంలోని చాలా మంది కాంట్రాక్టర్ల పరిస్థితి ఇలాగే ఉంది.మేము గ్రామాల అభివృద్ధి కొరకు లాభాలు ఆశించకుండా పనులు చేస్తున్నాం.కానీ ఇలాంటి అధికారుల వలన అటు ప్రభుత్వానికి,అధికారులకు చెడ్డ పేరు వస్తుంది.కాబట్టి ఇలాంటి అధికారులపై చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని కోరారు.

**నివేదికలను జిల్లా అధికారులకు పంపించాం**
**: పంచాయతీ రాజ్ డిఇ శ్రీరాములు**

ఈ విషయంపై పంచాయతీ రాజ్ డిఇ శ్రీరాములును సూర్య ప్రతినిధి వివరణ కోరగా ఆయన స్పందిస్తూ దేవనకొండ మండలంలోని కాంట్రాక్టర్ల విషయం తన దృష్టికి వచ్చిందని అయితే గతంలోనే సిమెంటు బస్తాలు ఇచ్చినట్లు రికార్డులో ఉన్నాయని అయితే తమకు సిమెంటు బస్తాలు అందలేదని కాంట్రాక్టర్లు చెబుతున్నారు.ప్రభుత్వం భవణాల నిర్మాణాలకు సిమెంటును మాత్రమే మంజూరు చేస్తుంది.బస్తాల స్థానంలో డబ్బు చెలించదని అయితే గత అధికారి ఆ సిమెంటు బస్తాలను ఎవరికి ఇచ్చారనే విషయంతో పాటు ఆయన విధుల సమయంలో మండలంలో జరిగిన పరిస్థితుల నివేదికలను జిల్లా అధికారులకు పంపడం జరిగింది.కాబట్టి నిజా నిజాలు త్వరలోనే తెలుస్తాయని తెలిపారు.

## మహానందిలో ఎలుగుబంటి హల్‌చల్

(మొదటిపేజీ తరువాయి)

కనిపించడంతో ప్రజలు భ యాందోళనకు గురవుతున్నారు. ప్రజలపై ఎక్కడ దాడులు చేస్తుందోనని భక్తులు, స్థానికులు, దుకాణ యజమానులు భయాందోళనకు గురవుతున్నారు. అటవీ శాఖాధికారులు, దేవస్థానం అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## జగనాసురుడికి కళ్ళు తెలిపిద్దాం

(మొదటిపేజీ తరువాయి)

దారుణమని, ఆయనకు వ్యతిరేకంగా కనీసం ఒక్క దారుణమని, ఆయనకు వ్యతిరేకంగా కనీసరరించలేకపోయారని విమర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్ కు నిరసనగా ఇప్పటి వరకు నిర్వహించిన మోత మోగిద్దం, న్యాయానికి సంకెళ్ళు, కాంతితో క్రాంతి, మనం చేద్దం జగనాసుర దహనం వంటి కార్యక్రమాలు విజయవంతం అయ్యాయని అన్నారు. చంద్రబాబు నాయుడు జైలు నుంచి కడిగిన ముత్యంలా బయటకు వచ్చి అందరికి అండగా నిలుస్తారని ఎవరూ అధైర్యపడవద్దని ధైర్యం నింపుతుర న్నారు.భువనేశ్వరి కన్నీటిని చూసి రాష్ట్ర ప్రజలు చలించిపోయి కనీళ్ళు పెట్టుకుంటున్నారని, రానున్న ఎన్నికల్లో ప్రజలు సైకో సీఎం కి ఓటు ద్వారా బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పోతురాజు రవికుమార్, నంది మధు, పార్లమెంట్ పార్టీ అనుబంధ కమిటీ అధ్యక్షులు కె.ఇ.జగదీశ్ యస్.అబ్బాస్, షేక్ ముంతాజ్, సత్రం రామక్రిష్ణుడు, పి.హనుమంతరావు చౌదరి, గున్నా మార్క్, చంద్రకాంత్, రామక్రిష్ణ, రామాంజనేయులు, రాజ్యలక్ష్మి, విజయకుమారి, మంగమ్మ, స్వర్ణలత, లలితమ్మ, విజేత మొదలగు వారితో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్య లేకుండా రెండు బోర్లు వేయించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



బోరు వేస్తున్న దృశ్యం

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** కొలిమిగుండ్ల మండలం చింతలాయపల్లె గ్రామంలో త్రాగునీటి సమస్య ఏర్పడంతో కొలిమిగుండ్ల మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దృష్టికి తీసుకెళ్లి బోరు వేయాలని కోరారు. వెంటనే ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్పందించి చింతలాయపల్లెలో రెండు బోర్లు వేయించారు రెండు ఇంచుల నీరు పడటంతో అంబటి గురివిరెడ్డి, గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## మురికినీటి శుద్ధి కేంద్రానికి స్థల పరిశీలన

**డోన్ మేజర్ న్యూస్:** డోన్ పట్టణంలోని మురికి నీటిని శుద్ధి చేసేందుకు మురికినీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు చేసేందుకు కావలసిన స్థలాన్ని పట్టణ సమీపంలోని సర్వే నంబర్ 340 బి లోని భూమిని జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. డోన్ ఆర్డిఓ వెంకటరెడ్డి ,తహసిల్దార్ విద్యాసాగర్, మండల సర్వేయర్ టి జగదీష్ లతో ఆయన చర్చించి భూ రికార్డులను పరిశీలించారు. భూసేకరణ చేసేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని వారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్యాపిలి తాసిల్దార్ చంద్రశేఖర వర్మ, మున్సిపల్ ఏఈ సురేష్, వీఆర్వోలు రాజు, సునీల్, రామకృష్ణారెడ్డి ,యూనిస్ ,గ్రామ సర్వేయర్ దాదా ఫక్రుద్దీన్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే అండర్ పాస్ బ్రిడ్జ్‌కు స్థల పరిశీలన

**డోన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కర్నూలు, నంద్యాల రైల్వే గేట్ల దగ్గర నూతనంగా నిర్మించనున్న రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణానికి కావాల్సిన స్థలాన్ని డోన్ ఆర్డిఓ వెంకటరెడ్డి, తహసిల్దార్ విద్యాసాగర్ ,రైల్వే ఎస్ఈ లు సాయి ప్రసాద్, అనిల్ కుమార్ లు సంయుక్తంగా పరిశీలించారు. అండర్ పాస్ నిర్మాణం చేపట్టేందుకు ఏ మేరకు భూసేకరణ చేయాల్సి వస్తుందన్న దానిపై అధికారులు చర్చించుకున్నారు.

బాలికల వసతి గృహంలో

## దాహం... దాహం...

(మొదటిపేజీ తరువాయి)

బాలికల వసతి గృహాలకు కల్పించాల్సిన బాధ్యత ఉంది. అయితే వసతి గృహంలో నీటికొరత తీవ్రంగా ఉంది. గత కొన్ని నెలల నుండి బాలికలు నీటికష్టాలు తప్పడం లేదు. దీంతో కాలకృత్యాలకు బట్టలు ఉతకడానికి, స్నానం చేయడానికి బాలికలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో రోజువారి కాలకృత్యాలకు, తాగడానికి నీటికోసం బిందేలు, బక్కెట్లు పట్టుకొని కి.మీ., దూరం పరుగులు తీయాల్సిన పరిస్థితి దాపురించింది. పాపం బాలికలకు విద్యపై దృష్టికన్న నీటిపైన ఎక్కువగా శ్రద్ధ వహిస్తున్నట్లు తెలుస్తోంది. వీరు పడే నీటి కష్టాలను చూసి బాలికలు ప్రభుత్వ కార్యాలయం ముందునుండే నీటిబిందేలు, బక్కెట్లతో నీటిని తీసుకొస్తున్నా, అధికారులు మాత్రం తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ బాలికల వసతి గృహంలో




బాలికల వసతి గృహం

అన్ని సౌకర్యాలు ఉంటాయని భావించి తమ పిల్లలను విద్యను అభ్యసించడానికి చేర్పిస్తే నీటి సమస్యతో ఇబ్బందులు పడడం చాలా బాధకరమని బాలికల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వసతి గృహలను పర్యవేక్షించే అధికారులు బాలికల సమస్యలను గాలికి వదిలేస్తున్నారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి బాలికలకు నీటి కష్టాలను తీర్చాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, మండలప్రజానీకం కోరుతున్నారు.

## వైసిపి పతనం ప్రారంభమైంది..

**నంద్యాల జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు**

**ప్రజా వైద్యశాల మల్లికార్జున**

**డోన్ రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలో పరిపాలన గాలికి వదిలేసి అరాచక పాలన సాగిస్తున్న వైసిపి సర్కార్ పతనం చంద్రబాబు అక్రమ అరెస్టుతోనే ప్రారంభమైందని నంద్యాల జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మల్లికార్జున అన్నారు .ఆదివారం డోన్ పట్టణంలోని నందమూరి తారక రామారావు విగ్రహము వద్ద కళ్ళు తెరిపిద్దాం కార్యక్రమం డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్ , ప్యాపిలి మండలం టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య ల అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. నారా చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్ట్ పై నిరసనగా ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులతో కలిసి కళ్ళకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో డోన్ పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, యూనిట్ ఇంచార్జ్ గురుస్వామి, గోవిందరెడ్డి , పట్టణ బీసీ సెల్ ఉపాధ్యక్షులు నీలం ప్రభాకర్, తెలుగుయువత కమిటీ నాయకులు ప్రవీణ్ రెడ్డి, మైనారిటీ కమిటి నాయకులు ఆలిబాబా, సత్యం రాజు, మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు బాలు, యూనిట్ ఇంచార్జ్ వీరాంజనేయులు,శీనిపండ్ల వెంకటరాముడు, ఉడుములపాడు చంద్ర, కలచట్ల ప్రసాద్, దొరపల్లె రవి , దొరపల్లె కోదండరామయ్య, డాన్ శ్రీను, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రమట్టిపై మట్టి మాఫియా

(మొదటిపేజీ తరువాయి)

మాఫియాను అడ్డుకునేందుకు సిద్ధమవుతుంది. ఎర్ర మట్టిని సమయం చూసి తొలుకునేందుకు వైసీపీ కాపు కాచింది. రాత్రయితే గాజులపల్లె రహదారిలో భారీ వాహనాలు మకాం వేస్తున్నాయి. అధికార యంత్రాంగం కళ్ళు గప్పి తొలుకునేందుకు అవకాశం కోసం ఎదురు చూస్తున్నాయి. ఎర్రమట్టి వద్దకు భారీ వాహనాలు వెళ్లినప్పుడు మండల టీడీపీ నాయకులు అడ్డుకునేందుకు గాజులపల్లె వద్ద మకాం వేస్తున్నారు. అధికార యంత్రాంగం పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యి అన్న చందంగా మారింది. వివరాల్లోకి వెళ్లితే... మండల పరిధిలోని గాజులపల్లెలో పెద్ద ఎత్తున ఎర్రమట్టి లభిస్తుంది. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ ఎర్రమట్టిని యద్దేచ్చగా తోలుతూ వస్తున్నాయి. జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్ మట్టి మాఫియాపై ఉక్కుపాదం మోపుతున్నారు. జిల్లాలో ఎక్కడ మట్టి మాఫియా జడలు విప్పినా అధికార యంత్రాంగంతో దాడులు చేయిస్తున్నారు. తాజాగా మహానంది మండలంలోని గాజులపల్లెలో గత మూడు రోజుల నుంచి మట్టి మాఫియా చెలరేగుతుంది. చెరువులోని మట్టిని రాత్రి వేళల్లో మాయం చేస్తున్నారు. రెండు రోజుల క్రితం ఒక ప్రభుత్వ శాఖ కోసం కొంత మట్టిని తోలారు. ఇదే అదనుగా మట్టి మాఫియా ఆ ప్రభుత్వ శాఖను బూచీగా చూపించి ఎర్రమట్టిని తోడేస్తున్నారు. రాత్రి వే ళల్లో పెద్ద ఎత్తున వాహనాలన రాకపోకలు సాగుతుండటంతో రహదారిపై ఉన్న గ్రామాల ప్రజలు మాఫియాపై పెదవి విరుస్తున్నారు. మండలానికి చెందిన ఇద్దరు అధికార పార్టీ నేతల కను సన్నల్లోనే మట్టి మాఫియా చెలరేగిపోతుంది. మట్టి మాఫియాను అడ్డుకునేందుకు టీడీపీ ఒక ఆయుధంగా మలుచుకుంది. రాత్రి ప్రొద్దుపోయిన తర్వాత టీడీపీ ద్వితీయ శ్రేణి నాయకులు గాజులపల్లెకు చేరుకుంటున్నారు. మట్టి మాఫియా వాహనాలు చెరువు వద్దకు వెళ్లిన వెంటనే అధికార యంత్రాంగానికి సమాచారాన్ని అందిస్తున్నారు. అధికార యంత్రాంగం తమ అధికారులను అక్కడికి పంపించడం ఒక ప్రక్రియగా మారిపోయింది. ఎన్నికల సమయంలో మాఫియా అంశాన్ని ప్రచార అస్త్రంగా మార్చుకునేందుకు టీడీపీ శ్రమిస్తుంది. ఎన్నికల సమయానికి నాలుగు డబ్బులు వెనకేసుకునేందుకు అధికార పార్టీ మాఫియాను ఒక ఆదాయ వనరుగా మార్చుకుంది. ఇరుపార్టీల నడుమ అధికారులు రాత్రి సమయాల్లో తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. జిల్లా స్థాయి అధికారులు మాఫియాపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# బిజిహళ్లిలో అనుమానాస్పదంగా భార్యభర్తలు మృతి

★ గ్రామంలో విషాదఛాయలు


రాజు (ఫైల్ ఫోటో)


రేణుక (ఫైల్ ఫోటో)

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** హొళగుంద మండలం చిన్నహ్యాట గ్రామ పంచాయితీ పరధిలోని మజర గ్రామమైన బోమ్మగుండన హళ్లి (బిజి హళ్లి)లో ఆదివారం భార్యభర్తలు ఇద్దరు అనుమానాస్పదంగా మృతి చెందారు. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన బోయ ఈర మల్లమ్మ,చెన్నప్పల కుమార్తె బోయ రేణుకను,హాలహర్వి మండలం గూళ్యం గ్రామానికి చెందిన బోయ రాజుకు ఇచ్చి రెండేళ్ళ క్రితం వివాహం చేశారు.దసర పండుగ సందర్భంగా రేణుక పుట్టింటికి బిజి హళ్లి గ్రామానికి వచ్చింది. భార్యను తీసుకుని పోవడానికి భర్త రాజు శనివారం వచ్చాడు. తన భార్యకు ఆదివారం వడి బియ్యం వేయాలని తరవాత పిలుచుకుని పోతానని అత్తకు రాజు చెప్పాడు.ఆయితే శనివారం రాత్రి భార్యభర్తలు ఇంట్లో,రేణకకు తండ్రి లేడు,తల్లి ఈర మల్లమ్మ బయట పడుకున్నారు.ఆదివారం ఉదయం నిద్ర లేచి చాలా సమయం గడిచినా వారు తలుపులు తీయక పోగ ఈర మల్లమ్మ తలుపులు తట్టి అరచినా పలకలేదు.కిటకిలోంచి చూస్తే రాజు(27) ఉరి వేసుకుని వేలాడుతూ రేణుక (20) కింద శవాలుగా కనబడడంతో ఈర మల్లమ్మ కేకలు వేసింది. చుట్టి పక్కన నివాసికులు


మృతదేహాలను పరిశీలిస్తున్న ఎస్ఐ, పోలీసులు

వచ్చి తలుపులను బద్దలుగొట్టి తీసారు.సమాచారం అందుకున్న ఎస్ఐ శ్రీనివాసులు,ఏఎస్ఐ శ్రీనివాసులు పోలీసులు చంద్ర హటా హటిన గ్రామానికి చేరుకుని మృతి చెందిన వారి తీరును పరిశీలించారు.రాజు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్ప డినట్లుగా రేణుక నోటిలో నాలుకను తెరచి కింద మృతి చెందడంతో భర్త చేతిలో హత్యకు గురైందా..? లేకా ఆత్మహత్యకు పాల్పడిందా..? అని పలు రకాలుగా అనుమాలు వ్యక్తం అవుతున్నాయి. రాత్రి భార్యభర్తల మధ్యం ఏమి జరగిందో తెలియదు గాని భార్య భర్తలు ఇద్దరు ఉదయానికి ఇలా శవమై కనబడ్డారని గ్రామ ప్రజలు ఆశ్వర్యానికి గురైయ్యారు.భార్యభర్తలు ఇద్దరు అన్యూనంగా ఉండే వారని వారి మధ్య ఎలాంటి గొడవలు లేవని రేణుక తల్లి ఈర మల్లమ్మ రోదిస్తు పోలీసులకు చెప్పింది.ఆమే ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ శ్రీనివాసులు కేసును నమోదు చేసుకుని శవాలను పోస్టుమార్టం నిమిత్తం ఆలూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసును దర్యాప్తు చేస్తున్నారు.భార్యభర్తలు ఇద్దరు మృతి చెందడంతో బిజి హళ్లి గ్రామంలో విషాద చాయాలు అలముకున్నాయి.




## టిప్పర్ టైర్ పేలి నలుగురికి గాయాలు..!

### ఒకరి పరిస్థితి విషమం


గాయపడ్న వ్రారు చికిత్స పొందుతున్న దృశ్యం

**ఎమ్మిగనూరుటౌన్, మేజర్‌న్యూస్ :** పట్టణ శివారులోని శివన్న నగర్ వద్ద ప్రభుత్వం నిర్మిస్తున్న జగనన్న కాలనీలో ఆదివారం ప్రమాదం చోటు చేసుకుంది. ఇళ్లు నిర్మాణం కొరకు ఇసుక లోడ్ తో వచ్చిన ఓ టిప్పర్ లారీ అక్కడ అన్లోడ్ చేసే సమయంలో పైభాగంలో ఉన్న విద్యుత్ తీగలు లారికి తగిలాయి. దీంతో ఆ టిప్పర్ లారీ టైరు గాలి తగ్గుతుండగా అది గమనించిన లారీ డ్రైవర్ కృష్ణ చూడటానికి వెళ్లగా ఒక్కసారిగా ఆ టైర్ పేలిపోయింది. కృష్ణ కు తీవ్రగాయలు కాగా పక్కనే ఉన్న మరో ముగ్గురుకు స్వల్ప గాయాలు అయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లారీ డ్రైవర్ కృష్ణ పరిస్థితి విషమం ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూలు కు తరలించారు.

## పశులపాక దగ్ధం

### రెండు గేదెలు, దూడలు సజీవ దహనం

### ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే శిల్పా


అగ్నిప్రమాదంలో గేదేలు సజీవ దహనమైన దృశ్యం


గాయపడ్న వ్రారు చికిత్స పొందుతున్న దృశ్యం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ప్రమాదవశాత్తు పశువుల పాకకు నిప్పంటుకొని భారీ పంటలు చెలరేగడంతో అందులో ఉన్న రెండు గేదెలు, రెండు దూడపిల్లలు సజీవ దహనమైన సంఘటన మండల పరిధిలోని వెంక టాపురం గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన విజయభాస్కర్ రెడ్డి అనే రైతు పశువుల పాకను ఏర్పాటు చేసుకొని గెదెలను పెంచుతూ మేత కోసం రెండు వాములను కూడా ఏర్పాటు చేసుకున్నారు. అయితే శనివారం అర్ధరాత్రి సమయంలో పశువుల పాకకు నిప్పటికొని భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఆలస్యంగా ఈ ప్రమాదాన్ని గుర్తించడంతో అప్పటికే పాకలో ఉన్న రెండు గేదెలు, రెండు దూడలు సజీవ దహనం కావడంతో పాటు రెండు గడ్డి వాములు దగ్గమైనట్లు రైతు తెలిపారు. దాదాపు 4లక్షల మేర నష్టం వాటిల్లిందని రైతు వాపోయాడు. గేదెలను పెంచుతూ జీవనం సాగించే రైతుకు వాటిని కోల్పోవడంతో ఏమిచేయాలో దిక్కుతోచని స్థితిలో ప్రభుత్వం తనను ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాన్ని గుర్తించిన వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో మంటలను అదుపుచేశారు. ఈ విషయాన్ని వైసిపి నాయకులు కుందూరు నాగేశ్వర రెడ్డి, సింగిరెడ్డి లక్ష్మిరెడ్డి, సుధాకర్, మధుసుధన్ రెడ్డి, సందీప్ రెడ్డిలు ఎమ్మెల్యే శిల్పా దృష్టికి తేవడంతో స్పందించిన శిల్పా తక్షణ సహాయంగా రూ. 20వేల సహాయాన్ని అందించారు. ఇలా జరగడం చాలా బాధకరమని, ప్రభుత్వం నుంచి మరింత సహాయం అందేలా చూస్తానని శిల్పా బాధిత రైతుకు హామి ఇచ్చారు.

## అంగన్‌వాడీ కార్మికులకు వేతనాలు పెంచాలి



సమావేశంలో మాట్లాడుతూ లలితమ్మ

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** అంగన్‌వాడీ కార్మికులకు వేతనాలు పెంచాలని, అలాగే ఫేస్ యాప్ రద్దు చేయాలని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ వెల్పర్స్ అసోసియేషన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లలితమ్మ, రాష్ట్ర ఉపాధ్యక్షులు మునెప్పలు మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్మికులకు ముఖ్యమంత్రి తెలంగాణా కంటే రూ. 1000 ఎక్కువగా ఇస్తానన్న హామీని నెరవేర్చాలన్నారు. అలాగే ఎఫ్ఆర్ఎస్ యాప్ అంగన్‌వాడీలకు ఇబ్బందిగా ఉందని, సిగ్నల్స్ లేకపోవడంతో ఫ్రీ స్కూల్ సక్రమంగా జరగడం లేదన్నారు. ప్రమోషన్ల విషయంలో రాజకీయం జోక్యం లేకుండా చూడాలన్నారు. మిని సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలన్నారు. 2017 నుంచి పెండింగ్‌లో టిఎ, డిఏలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్డు మెంట్ 62 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుగుణమ్మ, ఎఐటియుసి జిల్లా నాయకులు భాస్కర్, యూనియన్ నాయకులు జులేఖా, యామిని, చంద్రకళ, సుజాత, సులోచనమ్మలు పాల్గొన్నారు.

## బాలుడు అదృశ్యం



**కొలిమిగుండ్ల, మేజర్‌న్యూస్ :** కొలిమిగుండ్లలోని బందార్లపల్లె గ్రామానికి చెందిన గోగుల ప్రవీణ్ 13 తండ్రి గోగుల రామచంద్ర అను విద్యార్థి 28.10.2023వ తేదీన ఉదయం బందార్లపల్లె సమీపంలో గల జెడ్.పి హైస్కూల్ కు వెళ్లి తిరిగి సాయంత్రం 4:30 గంటలకు స్కూల్ నుండి ఇంటికి బయలు దేరాడు ఇంటికి రాకపోయే సరికి విద్యార్థి తల్లిదండ్రులు ఆచూకి కోసం గాలించినా కనపడలేదు. ఈ బాలుడు కనబడితే కింది నెంబర్లకు 9121101179, 9121101173 సంప్రదించవలసినదిగా ఎస్.ఐ రమేష్ రెడ్డి తెలిపారు.

## న్యాయం జైల్లో ఉంటే

# అన్యాయం రాజ్యమేలుతోంది : బీసీ

- నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో వైసీపీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డ బీసీ
- భారీగా తరలివచ్చిన టీడీపీ కుటుంబసభ్యులు

**బనగానపల్లెమేజర్,న్యూస్:** న్యాయం జైల్లో ఉంటే అన్యాయం రాజ్యమేలుతోందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారంనాడు బనగానపల్లె పట్టణంలో జి.ఎం.ఆర్ ఫంక్షన్‌హాల్ నందు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గస్థాయి విస్తృతస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నియోజకవర్గ పరిశీలకులు బాజీ చౌదరి హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్యాయం రాజ్యమేలుతుంటే న్యాయం జైల్లో ఉందని అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడిని తప్పుడు కేసుల్లో ఇరికించి అన్యాయంగా జైలుపాలు చేశారన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో దాదాపుగా 300కోట్ల స్కాం జరిగిందంటూ బాబును అరెస్టు చేసి ఆ తరువాత కాదు 23కోట్లు అంటూ మరో వాదన వినిపిస్తున్నారు. అవినీతికి నిజంగానే చంద్రబాబు పాల్పడి ఉంటే తన తప్పును నిరూపించాల్సింది పోయి గత 53రోజులుగా జైల్లో ఉంచి వారిని మనోవేదనకు గురి చేస్తున్నారని ఆయన విమర్శించారు. అంతేకాక వారి భార్య వారి కుటుంబ సభ్యులను సూటిపోటి మాటలతో హింశిస్తూ ఆడవారు అన్న కనికరం లేకుండా చేస్తున్నారని అన్నారు. గతంలో వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి జైల్లో ఉన్నప్పుడు వారి తల్లి భార్య, చెల్లి జనాల్లో తిరగలేదా వారిని ఆనాడు టీడీపీ



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీసీ


ఎన్.టి.ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

ప్రభుత్వం ఏమి అనలేదు కదా అని ఆయన గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందే తప్ప గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని ఆయన ఎద్దేవా చేశారు. అలాగే బనగానపల్లె నియోజకవర్గ విషయానికొస్తే నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఏ అభివృద్ధి జరిగిందో స్థానిక ఎమ్మెల్యే చూపించాలని గ్రామాల్లో సచివాలయాలు కట్టినంత మాత్రాన అభివృద్ధి జరగలేదని సచివాలయాలు అవసరమైనప్పటికీ వాటి ద్వార పంచాయితీరాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసి ఒక్క రూపాయి కూడా లేకుండా 0 బడ్జెట్ చేశారని అన్నారు. అలాగే నేడు వర్షాలు కురవక పంటలు ఎండిపోయి రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్న పరిస్థితుల్లో కనీసం కరువు మండలాలను కూడా ప్రకటించే పరిస్థితిలో ఈ పరిస్థితి లేదని ఆయన అన్నారు. గతంలో పడమటి పల్లెలు దాహార్తిని తీర్చడానికి ఎస్.ఆర్.బి.సీ నుంచి లిఫ్టు ఇరిగేషన్ ద్వార నీటిని తీసుకెళితే వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని పూర్తిగా నిర్వీర్యం చేసి పడమటిపల్లెల్లో త్రాగునీటికి కూడా కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని ఆయన అన్నారు. బనగానపల్లె పట్టణంలో ఎమ్మెల్యే 2014 ఎన్నికల ముందు 3వేల మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశాడని ఆ పట్టాలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. నేడు కూడా ఇండ్ల పట్టాల పంపిణీ అంటూ 3వేల మంది లబ్దిదారులను ఎంపిక చేస్తే తాను మూడు సంవత్సరాల క్రితం కోర్టును ఆశ్రయించడం జరిగిందని బఫర్ జోన్‌లో ఉన్న స్థలాలను తొలగించి కలెక్టర్ ఆధ్వర్యంలో పంపిణీ చేస్తే తాను సహకరిస్తానని ఎన్నిసార్లు చెప్పినా వైకాపా నాయకులు ముందుకు రావడం లేదని ఎందుకంటే వారు కమీషన్లకు కక్కుర్తిపడి సదరు స్థలాలను అమ్ముకున్నారని విమర్శించారు. అలాగే షాదీఖాన విషయంలో తాను ఇప్పటికే 50లక్షల దాక ఖర్చు చేశానని మరో 70లక్షలు అయితే షాదీఖాన పూర్తి అవుతుందని ప్రభుత్వం నుండి ఎటువంటి సహకారం అందకపోయినా ముస్లీం మైనార్టీల కోసం తానే సొంతంగా నిర్మాణాన్ని పూనుకుంటే స్థానిక ఎమ్మెల్యే అధికారుల ద్వార అడ్డుకుంటున్నారని అన్నారు. ఏది ఏమైనా 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే బనగానపల్లె పట్టణంలోని నిరుపేదలకు ఒక్కొక్కరికి రెండు సెంట్ల చొప్పున ఇండ్ల పట్టాలను పంపిణీ చేస్తానని ప్రభుత్వం నుంచి సహకారం అందకపోతే తన డబ్బుతోనైనా సరే కొని ఇండ్ల పట్టాలు పంపిణీ చేస్తానని ఆయన తెలిపారు. రాబోయే ఎన్నికల వరకు క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్ ఇంచార్జిలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలు తెలిపి తెలుగుదేశం పార్టీకి ఓటు వేసేలా వారిని కోరాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూ.34.70 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభం

◆ అభివృద్ధికి నిదర్శనం గంగుల కుటుంబం

**చాగలమర్రి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన చాగలమర్రి గ్రామాలలోని తిప్పనపల్లె, చిన్న భోదనం, మల్లివేముల రూ 34 కోట్ల 70 లక్షల రూపాయలతో నిధులతో వేసిన సిమెంటు రోడ్లు, తారు రోడ్డు, రక్షిత మంచినీరు, స్కూలు భవనము మరియు ప్రహరీ గోడ నిర్మాణము,డ్రైనేజీ తో పాటు పలు అభివృద్ధి పనులను ఆదివారం రాష్ట్ర జలవనురుల సలహా సంఘం,మాజీ శాసనమండలి సభ్యులు, గంగుల ప్రభాకర్ రెడ్డి, ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి ప్రారంభించారు. చాగలమర్రి మండలంలోని దాదాపు 35 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను ప్రారంభించి అభివృద్ధికి నిదర్శనం వైఎస్ఆర్ ప్రభుత్వంతోపాటు గంగుల కుటుంబమే అని నిరూపించడం జరిగింది. మండలంలోని సర్పంచ్ యామా నరసమ్మ, ఈదుల సరోజమ్మ, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ తులసమ్మ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. తిప్పనపల్లె చిన్నబోధం గ్రామంలో 15 లక్షల ఆదర్శ గ్రామము మరియు గడపగడప నిధులతో,సీసీ రోడ్డు నిర్మాణం, మల్లె వేముల 10 లక్షలతో ఆదర్శ గ్రామం నిధులతో వేయడం జరిగింది. 30 కోట్ల 30 లక్షల రూపాయలతో చాగలమర్రి నుండి మహాదేవపురం వరకు డబల్ తారు రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగింది. 1967లో అప్పటి శాసనసభ్యులు గంగుల తిమ్మారెడ్డి సింగల్ తారు రోడ్డు నిర్మాణం వేసి ప్రారంభించగా 2023 ఇప్పుడు ఆయన మనుమడు గంగుల బిజేంద్రారెడ్డి డబల్ రోడ్డు తారు రోడ్డును ప్రారంభించారు. చాగలమర్రిలోని నాలుగు సిమెంట్ రోడ్లను ప్రారంభించాగా, శుద్ధ జల కేంద్రమును, ఒక్క కోటి 70 లక్షల రూపాయల నిధులతో పాఠశాల భవనమును, పహరి గోడ నిర్మాణమును డ్రైనేజీ పనులను ప్రారంభించి అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముస్లిం మైనార్టీ ప్రధాన కార్యదర్శి, జే సి ఎస్ జిల్లా కోఆర్డినేటర్, షేక్ బాబూలాల్, మండల అధ్యక్షుడు వీరభద్రుడు, జెడ్పిటిసి సభ్యురాలు లక్ష్మీదేవి మండల కన్వీనర్ కుమార్ రెడ్డి ఉప మండల అధ్యక్షులు ముళ్ళ రఫీ, వైఎస్ఆర్సిపి పార్టీ సీనియర్ నాయకులు, గొడిగినూరు ఎంపీటీసీ పత్తి నారాయణ యామ వెంకట నరసింహారెడ్డి ఓబుల్ రెడ్డి మస్తాన్ రెడ్డి బాలకృష్ణారెడ్డి నరేష్ సింహారెడ్డి, వెంకటరామిరెడ్డి, రమణారెడ్డి స్వామి రెడ్డి, మల్లారెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు ఇబ్రహీం, ఎంపీటీసీలు లక్ష్మిరెడ్డి ఫయాజ్, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గణేష్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు ఇబ్రహీం, వ్యాపారవేత్త చక్రం షబ్బీర్ అహ్మద్, ఎంపీడీవో మహమ్మద్ దవల, మండల విస్తరణాధికారి సుదర్శన్ రావు, డి సుబ్బరాయుడు ఏఈ కొండారెడ్డి, షఫీ ఉల్లా,షాజహాన్ రమేష్, తోపుల నరసింహుడు వెంకటసుబ్బారెడ్డి మండల ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫీ తదితరులు పాల్గొన్నారు



. చిన్న భోదనంలో సిసి రోడ్డు ను ప్రారంభిస్తున్న రాష్ట్ర జల వనరుల సలహా సంఘం సభ్యులు గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే గంగుల నాని


రాష్ట్ర జలవణుల సంఘం సలహా సభ్యులు, గంగుల ప్రభాకర్ రెడ్డి, శాసనసభ్యులు గంగుల బీజేంద్రారెడ్డికిస్వాగతం పలుకుతున్న దృశ్యం

## నేడు కలెక్టరేట్‌లో జగనన్నకు చెబుదాం

### -స్పందన కార్యక్రమం

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన



**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి:** ఈనెల 30 వ తేదీ సోమవారం కర్నూలు కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడా జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## కావలి ఘటనను ఖండిస్తున్నాం

### బొందిలి సంఘం నేతలు



**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** కావలిలో బస్ డ్రైవర్ రామ్ సింగ్ పై దాడి ఘటనను ఖండిస్తున్నట్లు కర్నూల్ జిల్లా బొందిలి సంఘం నేతలు చెప్పారు. కర్నూల్లోని వీరి కార్యాలయంలో సమావేశమై మాట్లాడారు. ఇంకోసారి ఇలాంటి దాడులు జరుగుతే ప్రతి జిల్లాలో బొందిలి సంఘం ఆధ్వర్యంలో తీవ్రంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరిస్తున్నట్లు చెప్పారు. పోలీసులు దాడి చేసిన వారి మీద వెంటనే చర్యలు తీసుకొని వాళ్లను శిక్షించాలని కోరారు. ఈ ఘటనలో అడ్డం వచ్చిన ప్యాసింజర్లను కూడా కొట్టడం దారుణమని తెలిపారు. ఈ సమావేశంలో కర్నూల్ జిల్లా బందిలి సంఘం ప్రెసిడెంట్ నారాయణ సింగ్, సెక్రెటరీ విక్రమ్ సింగ్, వైస్ ప్రెసిడెంట్ రఘు సింగ్, మరియు నాగరాజ్ సింగ్, సాయిచరణ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన




**నంద్యాలటౌన్, మేజర్‌న్యూస్:** పట్టణం లోని నర్మద ఆసుపత్రి లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నంద్యాల శాఖ మహిళా విభాగం అధ్యక్షులు డాక్టర్ నర్మద,రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వసుధ రాణి,కార్య దర్శి మాధవి ఆధ్వర్యంలో రొమ్ము క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం మరియు అల్ట్రా సౌండ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎం ఎ మహిళా విభాగానికి నూతన నియమితులైన అధ్యక్ష,కార్యదర్శులు డాక్టర్ కల్పన, డాక్టర్ సరిత,డాక్టర్ ధనలక్ష్మి, డాక్టర్ శశి కిరణ్, మిషన్ పింక్ హెల్త్ విభాగం గౌరవఅధ్యక్షురాలు డాక్టర్ నాగమణి, అధ్యక్షులు డాక్టర్ అరుణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా శ్రీ రామ కృష్ణ విద్యా సంస్థల డైరెక్టర్ విజయ లక్ష్మీ హాజరయ్యారు. ఈ సందర్బంగా డాక్టర్లు మాట్లాడుతూ భారత దేశం లో ప్రతి నాలుగు నిమిషాలకు ఒక మహిళ రొమ్ము క్యాన్సర్ బారిన పడుతున్నారని, మహిళల్లో వచ్చే క్యాన్సర్ లలో రొమ్ము క్యాన్సర్ అనేది 25 శాతం నుండి 32 శాతం ఉంటుందని,రొమ్ము క్యాన్సర్ వల్ల బాధ పడే మహిళల్లో50 శాతం మంది అవగాహన లేక ఆసుపత్రులకు ఆలస్యంగా వస్తున్నారని తెలిపారు. రొమ్ము క్యాన్సర్ లక్షణాలు మరియు స్వీయ పరీక్ష గురించి అవగాహన కల్పించారు. అల్ట్రా సౌండ్ పరీక్షలను డాక్టర్ లలిత,డాక్టర్ భాగ్యలక్ష్మి నిర్వహించారు.

### ఆంధ్ర రాష్ట్రాన్ని నడిపించేది

## చంద్రబాబు మాత్రమే

### – నిజం గెలవాలిలో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపిన టిడిపి నాయకులు


కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలుపుతున్న మహాశక్తి సభ్యులు, టిడిపి నాయకులు

**బండిఆత్మకూరురూరల్, మేజర్‌న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్న నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందని మండల టీడీపీ నాయకులు తాటికొండ బుగ్గరాముడు, జాకీర్ ఖాన్‌లు తెలిపారు. నిజం గెలవాలి, మహాశక్తి కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఈర్నపాడు గ్రామంలో ఆదివారం మహిళలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమలో నియోజకవర్గ మహాశక్తి కన్వీనర్ గంగాదేవి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడును అక్రమంగా, అన్యాయంగా ఎలాంటి రుజువులేని ఆరోపణలతో అరెస్టు చేశారని ఈ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుంటుందన్నారు. రాష్ట్రంలో మహిళలు, నిరుద్యోగులు, విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రజలలో వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేక ఉందని రోజురోజుకు వైసీపీ పార్టీ దిగజారి పోతుందని వారు తెలిపారు. అన్యాయాన్ని నిలదీస్తే వైసీపీ నాయకులు సామాన్యులపై కేసులు నమోదు చేస్తున్నారని ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తూ రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేస్తున్నారని దుయ్యబట్టారు. త్వరలోనే న్యాయం గెలుస్తుందని నిజం గెలిచి తమ అధినేత చంద్రబాబు నాయుడు ప్రజల్లోకి వస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం కళ్లకు గంతలు కట్టుకొని నిజం గెలవాలి, బాబు బయటకు రావాలని అనే నినాదాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహాశక్తి సభ్యులు ఈర్నపాడు లక్ష్మిదేవి, అరుణమ్మ, వైవీ శ్రీకాంత్ రెడ్డి, గ్రామ టీడీపి నాయకులు బండి శ్రీను, భూపాల్, పిట్టం రామకృష్ణారెడ్డి, గౌడ్, శ్రీను, చలమయ్య, మహిళలు పాల్గొన్నారు.

### టీడీపీ – జనసేన పొత్తుతో

# జగన్‌కు వెన్నులో వణుకు

### – జిల్లా వ్యాప్తంగా కళ్ళు తెరిపిద్దాం


భూమా బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో కళ్ళకు గంతలు

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** టీడీపీ, జనసేన పొత్తుతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి వెన్నులో వణుకు పుట్టిందని మాజీ మంత్రి ఫరూక్ అన్నారు. నంద్యాల జిల్లా వ్యాప్తంగా కళ్ళు తెరిపిద్దాం కార్యక్రమంలో భాగంగా రాత్రి 7 నుంచి 7.05 నిముషాల వరకు కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన కార్యక్రమాలను టీడీపీ శ్రేణులు చేపట్టాయి. నంద్యాల జిల్లా కేంద్రంలో ఫరూక్ ఆధ్వర్యంలో ఒక సినిమా థియోటర్ ప్రాంగణంలో గుడ్డి ప్రభుత్వానికి కళ్ళు తెరిపించాలని కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన చేపట్టారు. ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరాచక పాలన సాగుతుందన్నారు. జగన్ నియంతల వ్యవహరిస్తున్నారన్నారు. చీకటి పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. జగ నాసురుడి కళ్ళు తెరిపించే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. చంద్రబాబును నిర్భందించి 50 రోజులు అయిన సందర్భంగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపు మేరకు నిరసన కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. టీడీపీ, జనసేన పొత్తుకు ప్రజలు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. వైసీపీ ఎన్ని అడ్డంకులు సృష్టించినా నిజం గెలుస్తుందన్నారు.

**మాజీ మంత్రి ఆధ్వర్యంలో ...**

మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్‌రెడ్డి నినాదాలు చేశారు. నిజం గెలవాలని పిలుపునిచ్చారు. ఈ


ఫరూక్ ఆధ్వర్యంలో కళ్ళకు గంతలు


ఏరాసు ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో కళ్ళకు గంతలు

కార్యక్రమంలో రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**భూమా బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో...**

భూమా బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో ఆయన స్వగృహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. భూమా మాట్లాడుతూ చంద్రబాబు కడిగిన ముత్యంలా వస్తారన్నారు. అధికారమే ధ్యేయంగా అధికార పార్టీ అక్రమంగా చంద్రబాబును ఇబ్బందులు పెడుతుందన్నారు. నిజం గెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఖలీల్, వలి, కైలాస్, మహబూబ్‌వలి, జైనాబి, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబు అరెస్టుకు నిరసనగా కళ్ళకు గంతలు

**కల్లూరు మేజర్‌న్యూస్ :** టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ ఆయనకు మద్దతుగా ఆదివారం సాయంత్రం మాధవి నగర్ గౌరు స్వగృహం వద్ద సాయంత్రం 7:00 ల నుండి 7:05 నిముషాల వరకు నిజం గెలవాలి - ప్రభుత్వ కళ్ళు తెరిపిద్ధం కార్యక్రమం లో భాగంగా టిడిపి పాణ్యం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత్ర రెడ్డి నందికొట్కూరు కోఆర్డినేటర్ గౌరు వెంకటరెడ్డితోపాటు నాయకులు కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గంగాధర్ గౌడ్, బిసి సెల్ రాష్ట కార్యదర్శి కాసాని మహేశ్ గౌడ్, జిల్లా కార్యదర్శి కేతురు మదు, బిసన్న, ధనుంజయ, డివి చంద్ర, కాకరవాడ చిన్న వెంకట స్వామి, మొహమ్మద్ రఫీ, రవి, శీను, బాబా తదితరులు పాల్గొన్నారు

## నిజం గెలవాలని నిరసన

### కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపిన టిడిపి నాయకులు



**బనగానపల్లె మేజర్ న్యూస్:** టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ బనగానపల్లె పట్టణంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం టిడిపి నాయకులు కళ్ళ కు గంతలు కట్టుకొని న్యాయం గెలవాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ మాట్లాడుతూ,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేసి నేటికీ 51 రోజులు అయినాయని, ఆయన అక్రమ అరెస్టును నిరసిస్తూ.. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపు మేరకు ఆయన జైలు నుండి త్వరగా బయటికి రావాలని, వైసీపీ రాక్షస పాలన కళ్ళు తెరవాలని టీడీపీ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో కళ్ళగంతలు కట్టుకొని నిరసన కార్యక్రమం నిర్వహించినట్లు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. నిరసన కార్యక్రమం లో భాగంగా పట్టణంలోని టిడిపి కార్యాలయం నుండి మెయిన్ రోడ్ వరకు కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్త లు,టిడిపి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నిజం గెలవాలి - కళ్ళు తెరిపిద్దాం

### కల్లూరు మండల టిడిపి అధ్యక్షుడు డి.రామాంజనేయులు

**కల్లూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు పాణ్యం నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే గౌరు చరితమ్మ ఆదేశానుసారం కల్లూరు మండలం కే మార్కాపురం గ్రామంలో ఆదివారం కల్లూరు మండలం టిడిపి పార్టీ అధ్యక్షులు డి రామాంజనేయ ఆధ్వర్యంలో చంద్రబాబునాయుడుని అక్రమ అరెస్టును ఖండిస్తూ చంద్రబాబు నాయుడు కి మద్దతుగా నిజం గెలవాలి -కళ్ళు తెరిపిద్దాం ప్రోగ్రాం లో భాగంగా కళ్లకు గంతలు కట్టుకొని కే మార్కాపురం గ్రామ సీనియర్ నాయకులు మహిళలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన తెలియ జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# వైసీపీ చీకటి పాలనకు కళ్లు తెరిపిద్దాం..!

- చంద్రబాబుకు అండగా నిలబడతాం..
  అన్యాయాన్ని నిలదీస్తాం
- కళ్లకు గంతలు కట్టుకొని టీడీపీ శ్రేణులు నిరసన



కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే బీవీతో పాటు నాయకులు

**ఎమ్మిగనూరుటౌన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో వైసిపి చీకటి పాలనను కళ్ళు తెరిపిద్దామని, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ అరెస్టుతో రాష్ట్రానికి చీకటి రోజులు వచ్చాయని, చంద్రబాబును జైల్లో ఉంచి సీఎం జగన్ రెడ్డి ఆనందం పొందుతున్నారని మాజీ ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు అక్రమ అరెస్టు చేసి 51 రోజులుగా జైల్లో నిర్బందించినందుకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పిలుపు మేరకు కళ్ల తెరిపిద్దాం అంటూ కళ్లకు గంతలు కట్టుకొని మాజీ ఎమ్మెల్యే బీవీతో పాటు పార్టీ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీవీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చంద్రబాబుకు అండగా నిలబడతాం, అన్యాయాన్ని నిలదీస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వం కక్ష సాధింపుతో మచ్చలేని చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి అన్యాయంగా అరెస్టు చేసిందని మండిపడ్డారు. బాబాయ్ ని చంపిన వ్యక్తి, అరెస్టు చేయాలని సిబిఐ వస్తే పోలీసుల ప్రొటెక్షన్ ఇచ్చి కాపాడుతారని, అనేక కేసుల్లో సీఎం జగన్ బెయిల్ పై స్వేచ్ఛగా బయట తిరుగుతున్నారని మరి ఏమి చేయని వ్యక్తి చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించడం దుర్మార్గమన్నారు. ఇదంతా రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకుంటున్నారని తెలిపారు. ఈ కుట్రలను ఎండ గట్టేందుకు ధర్మ పోరాటానికి మద్దతుగా ప్రజలు అండగా నిలవాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న ఈ ప్రభుత్వానికి ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ధర్మ పోరాటంలో విజయం తమదేనున్నారు. చంద్రబాబు ఆరోగ్యానికి ఏమైనా ఇబ్బంది జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. న్యాయవ్యవస్థల పైన నమ్మకం ఉందని చంద్రబాబు కడిగిన ఆణిముత్యంలా బయటకు వస్తారన్నారు. ఆ రాష్ట్రంలో వైసిపికి రజక సమాధి తధ్యమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నిరసన తెలియజేస్తున్న దృశ్యం

## కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేసిన భూమా అఖిలప్రియ

**ఆళ్ళగడ్డ , మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా న్యాయం గెలవాలి అని కోరుతూ ఆదివారం స్థానిక శ్రీరామ కళ్యాణ మండపంలో కార్య కర్తలతో పెద్ద ఎత్తున సమావేశం నిర్వహించారు. జగనాసుర చీకటి పాల నకు వ్యతిరేకంగా మనం అందరం కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అందులో భాగంగా కార్యకర్తలతోపాటు భూమా అఖిలప్రియ, భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డిలు కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భూమా అఖిలప్రియ మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు పై వైసీపీ ప్రభుత్వం అక్రమంగా కేసులు పెట్టి నిర్బందించారన్నారు. ఆయన మచ్చలేకుండా బయటకు వస్తారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యకర్తలు నిరంతరం ప్రజల్లో ఉంటూ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న దురాగతాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని పిలుపునిచ్చారు. తాలూకా టీడీపీ నాయకులు భూమా భార్గవరామ్‌తో పాటు మండలాల నుంచి పెద్ద ఎత్తున తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### జగన్ కళ్లు తెరిపిద్దామంటూ కళ్లకు గంతలు కట్టుకొని

## టిడిపి శ్రేణులు నిరసన

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** జగన్ కళ్లు తెరిపిద్దామని కళ్లకు గంతలు కట్టుకొని టిడిపి నాయకులు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఉసేనాపురం ఓర్వకల్లు గ్రామాలతో పాటు మిగతా గ్రామాలలో నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ పిలుపుమేరకు టిడిఇ నాయకులు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ ఆయనకు మద్దతుగా నిజం గెలవాలి కళ్లు తెరిపిద్దాం కార్యక్రమంలో భాగంగా కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేయడం జరిగిందని ఇప్పటికైనా జగన్‌మోహన్ రెడ్డి మారి కళ్లు తెరవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపపి మండల కన్వీనర్ గోవిందరెడ్డి, కొంతలపాడు సుధాకర్, రామ గోవిందు, బండల నారాయణ, నాగరాజు, కెవి మధు, గువ్వ రవి తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తలే నా బలం

### రాష్ట్ర జలవనరుల సంఘం సలహా సభ్యులు గంగుల ప్రభాకర్‌రెడ్డి

**చాగలమర్రి, మేజర్‌న్యూస్ :** ఆళ్లగడ్డ నియోజకవర్గం కార్యకర్తలు, ప్రజలు గంగుల అభిమానుల బలముతోనే ఇన్ని పదవులు పొందాలని రాష్ట్ర జల వనరుల సలహా సభ్యులు, మాజీ శాసనమండలి సభ్యులు గంగుల ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం సుభాషిని రెడ్డి ఫంక్షన్ హాల్ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముస్లిం మైనార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ బాబూలాల్ అధ్యక్షతన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గంగుల ప్రభాకర్ రెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ తాను 1967లో రాజకీయ ఆరంగ్రేటం చేశానని ఆనాటి నుండి నేటి వరకు నాకు కష్టం వచ్చినా, బాధ వచ్చినా, కార్యకర్తతోనే పంచుకొని కార్యకర్త అవిష్టమేరకే ముందుకు సాగుతున్నానన్నారు. అందుకే ఇంతటి మహ కుటుంబం దక్కిందన్నారు. ఆనాటి నుండి నేటి వరకు ఎంతోమంది ముఖ్యమంత్రుల తో పనిచేశానన్నారు. నేడు కూడా జగన్మోహన్ రెడ్డి తో పనిచేయడం అదృష్టంగా భావించారు. ముఖ్యమంత్రి కోసం పనిచేసినందుకు పెద్ద బాధ్యతను అప్పజెప్పి ఎంతో ఉన్నతమైన పదవులను ఇవ్వడమే కాకుండా రాష్ట్ర జలవనురుల శాఖకు సంబంధించి ఆయనకు సలహాదారులుగా నన్ను నియమించుకోవడం గొప్ప విషయం అన్నారు. కార్యకర్తలు బలంగా ఉంటేనే నాయకులకు బలం లభిస్తుంది అన్నారు. తాను నీతి నిబద్ధత రాజకీయాలు



మాట్లాడుతున్న గంగుల ప్రభాకర్‌రెడ్డి

చేశానని చిల్లర రాజకీయాల్లో చేసే వ్యక్తులు చిల్లర మాటలు చేస్తున్నారన్నారు. రాజకీయంలో ప్రోటోకాల్ సిద్ధాంతాన్ని పాటించాలని సూచించారు. వారిలాగా పదవులు ఊరికేనే తీసుకోలేదని పోటీ చేసి అత్యధికంగా గెలుచుకున్నారని ప్రోటోకాల్ ప్రకారమే అధికారులు పిలవడం జరిగిందన్నారు. చిల్లరగా మాట్లాడే వారికి ఇది చివరి సమాధానమని హెచ్చరించారు 2024 లో మార్చిలో జరిగే ఎన్నికల్లో చిల్లరగా మాట్లాడే వారికి సమాధానం ప్రజలే చెప్తారని ఆయన అన్నారు. అభివృద్ధి కోసం పాటుపడాల తప్ప ఏదో చేద్దాం సాధిద్దామని



జలవనుల సలహా సభ్యులు గంగుల ప్రభాకర్ రెడ్డికి ఘన సన్మానం

వేదిక దొరికిందని చిల్లరగా మాట్లాడరాదని సూచించారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం అభివృద్ధి కోసం ఒక వేదికలో అంశంపై చర్చించేదానికి మా కుటుంబం ఎప్పుడు సిద్ధంగా ఉంటుందన్నారు. అనంతరం ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బీజేంద్రారెడ్డి మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గం అభివృద్ధికి నిదర్శనం మా కుటుంబమేనని, 1967లో మా అబ్బ గారైన గంగుల తిమ్మారెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలబడి గెలిచారని, 1977లో కూడా స్వతంత్ర అభ్యర్థి గానే ప్రజల ఆదరాభిమానం కార్యకర్తల బలముతో గెలుపొందడం జరిగిందన్నారు. అదే స్ఫూర్తితో తాను ముందుకు సాగుతున్నానని ప్రజల కష్టం తెలుసుకునేందుకు ప్రతి ఇంటికి ప్రతి గడపకు వెళ్లి అడుగుతున్నాను అన్నారు. ప్రజల అభివృద్ధి కోసం తాను నిరంతరము పనిచేస్తానని తెలిపారు. ప్రతి కార్యకర్త చిల్లర వ్యవహారాలు చిల్లర మాటలు మాట్లాడే వారికి స్పందించరాదని ఇవి ఇదే చివరి సమాధానమన్నారు ప్రజల అభివృద్ధి కోసం తాము నిరంతనం పాటుపడతామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన బడుగు బలహీన వర్గాల ఎస్సీ ఎస్టీ బీసీల సమావేశాన్ని విజయవంతం చేసి రాష్ట్రంలోనే పాదయాత్రలో ఆళ్లగడ్డ నియోజకవర్గం మారు మ్రోగిందన్నారు. బస్సు యాత్రను కూడా ప్రతి నాయకుడు ప్రతి కార్యకర్త ప్రజలు గంగుల కుటుంబ అభిమానులు విశేషంగా తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిపీ వీరభద్రుడు, మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, జెడ్పిటిసి సభ్యురాలు లక్ష్మీదేవి, సీనియర్ నాయకులు పత్తి నారాయణ, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గణేష్ రెడ్డి, రామ గురువిరెడ్డి,రాష్ట్ర డైరెక్టర్ శ్రీ బాలవిద్య, చాగలమరి ఉప సర్పంచ్ మహమ్మద్ షేక్ సుహేల్, శేషు రమేష్, ఆర్యవైశ్య నాయకులు ఆర్‌ఎస్ రమణ, తోమ్మండ్రు నాగేంద్ర కుమార్, ఐడియా బాబు, బచ్చు సుబ్రహ్మణ్యం పెద్ద రాముడు, కొండయ్య, దస్తగిరి, వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

సోమవారం | 30 అక్టోబర్ 2023

# భక్తురాలి చరవాణి భద్రంగా అప్పగింత


భక్తురాలికి చరవాణిని అప్పగిస్తున్న సిబ్బంది

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది క్షేత్రానికి దైవదర్శనం నిమిత్తం వచ్చి చరవాణిని పోగొట్టుకున్న భక్తురాలికి ఆ చరవాణిని సిబ్బంది భద్రంగా అప్పగించారు. ఆదివారం ఒడిస్సా రాష్ట్రంలోని పాలూసర్ గ్రామానికి చెందిన సంగీత కుటుంబ సమేతంగా క్షేత్రానికి వచ్చారు. కొబ్బరికాయలు కొనుగోలు చేస్తూ అక్కడ పోగొట్టుకున్న చరవాణిని షాపు యజమాని సుబ్బరామయ్య గుర్తించి సిబ్బంది క్రిష్ణారెడ్డి ద్వారా మైకుల్ అనౌన్స్ చేయించి ఆ చరవాణిని భక్తురాలికి భద్రంగా అప్పగించారు. దాదాపు రూ.20వేలు విలువచేసే చరవాణిని అప్పగించడంతో సిబ్బందికి భక్తురాలు కృతజ్ఞతలు తెలిపారు.

# విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలి


రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న నాగరాముడు

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని, కడప స్టీల్ ప్లాంట్‌ను తక్షణమే ప్రారంభించాలని నవంబర్ 8న జరిగే విద్యాసంస్థల బంద్ జయప్రదం కోసం నంద్యాలలో విద్యార్థి, యువజన, ప్రజా సంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈసమావేశం ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు అధ్యక్షతన జరగగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, టీడీపీ నాయకులు జిల్లెల్ల శ్రీరాములు, సీపీఎం పట్టణ కార్యదర్శి గౌస్ సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు శంకర్ తదితరులు పాల్గొని బంద్‌కు మద్దతు ప్రకటించారు.

# మాళమల్లేశ్వరస్వామికి భక్తులు విశేషంగా పూజలు


స్వామి వారికి పూజలు చేస్తున్న దృశ్యం

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** హొళగుంద మండలం నెరణికి,నెరణికి తాండ,కొత్తపేట గ్రామాల పరిధిలోని దేవరగట్టు క్షేత్రంలో కొలువైన మాళమల్లేశ్వరస్వామి వార్లకు ఆదివారం భక్తులు విశేషంగా పూజలు చేశారు. శనివారం పౌర్ణమి రోజున రాత్రి చంద్రగ్రహణం ఏర్పడడంతో గ్రహణం విడుపు సందర్భంగా ఆదివారం భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి దేవాలయంలో స్వామి వారికి పూజలు చేశారు. అర్చకులు రుద్రాభిషేకం, బిల్వార్చన, పుష్పార్చన, మహమంగళారతి పూజలు చేశారు. అమ్మవారికి కుంకుమ, బండారు అర్చన పూజలు చేశారు. దైవదర్శనం చేసుకున్నారు. భక్తుల అధిక సంఖ్యలో హజరైయ్యారు.

# మురికి నీటి శుద్ధి కేంద్రం ఏర్పాటుకు స్థల పరిశీలన


అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలిస్తున్న జేసి టి.రాహుల్‌కుమార్‌రెడ్డి

**డోన్, మేజర్‌న్యూస్ :** పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేయబోయే మురికినీటి శుద్ధి కేంద్రంకు ఆదివారం నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కువమార్‌రెడ్డి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణంలోని సర్వే నెంబర్ 340-బి నందు గల స్థలాన్ని జాయింట్ కలెక్టర్ భూసేకకరణకు చేసేందుకు భూమిని తనిఖీ చేసి, గ్రామ రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట డోన్ ఆర్‌డిఓ వెంకట్‌రెడ్డి, తహశిల్దార్ విద్యాసాగర్, ప్యాపిలి తహశిల్దార్ చంద్రశేఖర్‌వర్మ, మండల సర్వేయర్ జగదీష్,మున్సిపల్ ఏఈ సురేష్, విఆర్‌ఓలు రాజు, సునీల్, రామకృష్ణారెడ్డి, యూనుస్, గ్రామ సర్వేయర్ దాదా ఫకృద్దీన్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ ఆపదలో బాధిత కుటుంబానికి అండ

**పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ**


బాదితులకు చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి కింద విడుదలయ్యే నగదు ఆపద సమయంలో బాదిత కుటుంబానికి భరోసానిస్తుందని పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ అన్నారు. పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా సిఎం వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి సిఎం రిలీఫ్ ఫండ్ విడుదల చేయడం ఆయన సహృదయానికి నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా ఆదివారం మండల పరిధిలోని చెరుకులపాడు గ్రామంలోని ఎమ్మెల్యే స్వగృహం నందు సిఎం రిలీఫ్ ఫండ్ కింద దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. క్రిష్ణగిరి, తుగ్గలి, వెల్దుర్తి మండలాలలో సిఎం సహాయ నిధి కింద దరఖాస్తు చేసుకున్న ఈడిగ నారాయణ(కర్లకుంట): రూ.30వేలు, మంగలి జ్యోతి(గువ్వలకుంట్ల): రూ.36వేలు, షేక్ రతన్‌దాదా ఇంతియాజ్‌భాష(బొందిమడుగుల): రూ.2లక్షలు, అప్ప విమల(ఉపర్లపల్లి): రూ.1,20,000లు, కురువ ఎల్లకృష్ణ (లక్ష్మి నగరం): రూ.22వేలు, నర్సింగ్ శివకేశవరెడ్డి(నర్సాపురం): రూ.2,40,000లు, కంచె నారాయణ(గోవర్ధనగిరి): రూ.1లక్ష సిఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను బాదితులకు అందజేశారు. అనంతరం సిఎం వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మకు బాదితులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుగ్గలి, వెల్దుర్తి, క్రిష్ణగిరి మండలాల వైకాపా నాయకులు, బాదితులు పాల్గొన్నారు.

# చంద్రబాబు కేసులో న్యాయ దేవతకు కళ్ళకు గంతలు కట్టారు


కళ్ళకు గంతులు కట్టుకొని నిరసన చేపడుతున్న తెదేపా నాయకులు

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** చంద్రబాబు పై అక్రమ అవినీతి కేసులు బనాయించి న్యాయదేవత కళ్ళకు గంతలు కట్టారని అందుకే నిజం గెలవాలని తెదేపా జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఇచ్చిన పిలుపు మేరకు ఆలూరు మండలం మొలగవల్లి గ్రామంలో మండల కన్వీనర్ అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో తెదేపా నాయకులు అంజినయ్య యాదవ్, రాం నాథ్ యాదవ్,మోకా మల్లయ్య, రంగస్వామి, రంగన్నగోపాల్ లు కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 50 రోజులు అవుతున్నా ఇంతవరకు బెయిల్ ఇవ్వకుండా వాయిదాల మీద వాయిదాలు వేస్తూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకున్నారని పాలక ప్రభుత్వాలు న్యాయదేవత కళ్ళకు గంతలు కట్టారని అన్నారు.నిజం గెలవాలి అని చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి చేపట్టిన యాత్రతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగిరావలని అన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు ఈరన్న, చేరుకులపాడు హరి, ప్రసాద్, నాగేష్, జలందర్, మంగయ్య, సుబ్బారాయుడు, రవిబాబులు పాల్గొన్నారు.

# ఏఐటియుసి 104 వ్యవస్థాపక దినోత్సవాన్ని జయప్రదం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న ఏఐటియుసి నాయకులు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్:** ఈనెల 31వ తేదిన నిర్వహించే ఏఐటియుసి 104వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ఏఐటియుసి సీనియర్ నాయకులు హరిప్రసాద్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక ఏఐటియుసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1920, అక్టోబర్ 31వ తేదిన ఏఐటియుసిని ముంబాయి నగరంలో స్థాపించడం జరిగిందన్నారు. ఆనాటి నుండి నేటి వరకు బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా గళం విప్పిన భారత కార్మికవర్గం మొట్టమొదటి కేంద్ర కార్మిక సంఘం ఏఐటియుసి అన్నారు. విపత్కరమైన పరిస్థితుల్లో కార్మిక వర్గాన్ని మరింత సంఘటితపరచి ఐక్య ఉద్యమాల ద్వారా హక్కులను, చట్టాలను కాపాడుకొని, దేశ అభివృద్ధిలో కీలకపాత్ర వహించే ప్రభుత్వ రంగ పరిశ్రమలను నిలబెట్టుకునే అవసరం ఎంతైనా ఉందన్నారు. కావున ఈనెల 31వ తేదిన నిర్వహించే ఏఐటియుసి వ్యవస్థాపక దినోత్సవాన్ని కార్మికులు అధికంగా పాల్గొని జయప్రదం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఐటియుసి మండల అధ్యక్షుడు బి.మాధవస్వామి, భవన, నిర్మాణ కార్మిక సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షుడు జి.నాగమద్దయ్య, మండల అధ్యక్షుడు రామాంజినేయులు, మండల కార్యదర్శి జి.చిన్నమాదులు, ఆటోవర్కర్ యూనియన్ మండల నాయకుడు యేసయ్య, మినీ ఆటోవర్కర్ నాయకులు కృష్ణ, రవి, చిన్న వ్యాపారస్తుల మండల కార్యదర్శి సి.అనీల్‌కుమార్‌లు పాల్గొన్నారు.

# గాయత్రి దేవి దేవాలయం నిర్మాణానికి విరాళం

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** హొళగుందలో పెద్ద చెరువు వద్ద నూతనంగా నిర్మిస్తున్న గాయత్రి దేవి దేవాలయ నిర్మాణానికి ఎల్లార్తి గ్రామనికి చెందిన ప్రజా సేవకుడు బోయ మల్లికార్జున తనవంతుగా రూ.5 వేలు విరాళం ఇచ్చారు.వైసీపీ ఆలూరు తాలుకా ఇన్‌చార్జీ గుమ్మనూరు నారాయణస్వామి చేతుల మీదగా నగదును నిర్వహకులకు అందజేశారు.తన వంతుగా విరాళం ఇచ్చిన ప్రజాసేవకుడు మల్లికార్జునకు ఈ సందర్భంగా నిర్వహకులు కృతజ్ఞతలు తెలిపారు.


తనవంతు విరాళం ఇస్తున్న ప్రజాసేవకుడు మల్లికార్జున

### విశాఖ ఉక్కు పరిశ్రమ రక్షణ కోసం

# విద్యా సంస్థ బంద్‌ను జయప్రదం చేయండి

**- విద్యార్థి యువజన సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం**

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణకై కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు నవంబర్ 8న విద్యా సంస్థలు తలపెట్టిన బంద్‌ను జయప్రదం చేయాలని విద్యార్థి యువజన సంఘాలు పిలుపునిచ్చారు. ఈ నెల 8వ తేదీన విద్యా సంస్థలు తలపెట్టిన బంద్‌కు కొరకు మండల కేంద్రంలోని స్థానిక పొదుపు భవనంలో రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ రౌంట్ టేబుల్ సమావేశానికి ఎఐఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శరత్‌కుమార్, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, టీడీపీ మండల అధ్యక్షులు గోవిందరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి సుధాకర్, సిపిఎం మండల కార్యదర్శి నాగన్న, ఆర్‌విఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్‌లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలోని ప్రభుత్వ ఆస్తులను కారు చౌకగా బడా కార్పొరేట్ శక్తులకు అందిస్తుందని 32 మంది యువజన నాయకుల ప్రాణ త్యాగాలతో ఏర్పాటైన విశాఖ ఉక్కు పరిశ్రమను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణకు పూనుకోవడం తగదన్నారు. ఈ పరిశ్రమకు అనుబంధంగా ఇనుము గనులు కేటాయించకపోవడం



రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

సిగ్గు చేటన్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి జీవనోపాధి కల్పిస్తున్న ప్రైవేటీకరణ చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం నూతన పరిశ్రమలను ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించడంలో ఘోరంగా విఫలమైందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడంలో ప్రభుత్వం బాధ్యతారహితంగా వ్యవహరిస్తుందన్నారు. చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించాలన్నారు. కడప పరిశ్రమ ఉక్కు పరిశ్రమను వెంటనే చేపట్టాలని, దశాబ్దాలకు పైగా ఉద్యమాలు చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శిలాఫలకాలకే పరిమితం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్‌ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి పెద్దయ్య, అయ్యన్న, మండల నాయకులు రాజు, రాహుల్, అభి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# ఆళ్లగడ్డలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అపూర్వం



**ఆళ్లగడ్డ , మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని పాల సాగరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అపూర్వ రీతిలో జరిగింది. 1973 వ సంవత్సరంలో ఈ పాఠశాలను స్థాపించి ఇప్పటికి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్వర్ణోత్సవ సంబరాలను పూర్వ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. 50 ఏళ్ల వటవృక్షం కింద ఓ న మా లు.. దిద్దుకున్న విద్యార్థులంతా ఒకటయ్యారు. వారంతా... చిన్ననాటి స్నేహితులు. ఒకే చోట కలిసి చదువుకున్నారు. పదవ తరగతి చదువుకున్న తర్వాత స్కూలు నుండి విడిపోయి ఉన్నత చదువులు చదువుకొని కొందరు ప్రభుత్వ ఉద్యోగాలలో స్థిరపడగా.. మరికొందరు వ్యాపారము, రాజకీయం తదితర రంగాలలో కొనసాగుతున్నారు. విద్యార్థి దశలో తమ మధుర స్మృతులను తలుచుకుంటూ ఒకరికొకరు ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. 50 సంవత్సరాల తర్వాత ఒకరినొకరు కలుసుకొని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే తమకు విద్యాబుద్ధులు నేర్పి ఇంతటి ప్రయోజకుల ను చేసిన గురువులందరికీ పాదాభివందనాలు చేస్తూ.. జ్ఞాపికలు శాలువాలు దండలతో గురువులను ఘనంగా సత్కరించుకున్నారు. ఈ అపూర్వ విద్యార్థుల సమ్మేళనానికి పాల సాగరం హై స్కూల్ వేదికగా మారింది. 1973 వ సంవత్సరంలో స్థాపించిన పాఠశాలలో 50 సంవత్సరాల పాటు చదివిన పదవ తరగతి విద్యార్థులంతా ఒకే వేదికపై కలిసి బాల్యస్మృతులను నెమరు వేసుకున్నారు. బ్యాచులంతా కలసి తమ గురువులతో సహా గ్రూప్ ఫోటోలు తీయించుకొని సందడి చేశారు. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళన ఏర్పాటు చేసిన నిర్వాహకులకు గురువులు ఆశీస్సులను అందజేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న SSC బ్యాచ్ విద్యార్థి,నంద్యాల విజయ మిల్క్ డైరీ చైర్మన్ SV జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ తమ విజయానికి కారణమైన గురువులందరికీ పేరుపేరునా శుభాకాంక్షలు, తెలియజేశారు. వారంతా ఆయురారోగ్యాలతో ఉండాలని మనసారా కోరుకున్నారు. ఈ పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారి దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ పాల సాగరం హై స్కూల్ ను మరింత అభివృద్ధి చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. పాఠశాల విశ్రాంత ఉపాధ్యాయుడు శివారెడ్డి స్వర్ణోత్సవ సంబరాలను ఇంత ఘనంగా నిర్వహిస్తున్న పూర్వ విద్యార్థులను మీడియా ముఖంగా అభినందిం చారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి సంఘ నాయకులు జగన్మోహన్ రెడ్డి, జయచంద్ర రెడ్డి, గోపాల్ రెడ్డి, దస్తగిరి రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, నరసింహారెడ్డి, నాగరాజు, ప్యాపిలి శ్రీధర్, పిట్టం శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిజం గెలవాలి

## - చంద్రబాబు అరెస్టు దారుణం
## - రాజకీయ కక్ష్యతోనే ఇరికించారు...



కళ్లకు గంతలు కట్టుకొని నిరసన చేస్తున్న టీడీపీ నాయకులు

**ఆస్పరి, మేజర్‌న్యూస్ :** నిజం గెలవాలని, చంద్రబాబు నాయుడును అరెస్టు దారుణమని మాజీ ఎంపిపి కృష్ణయాదవ్, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ సంజన్న, మండల ఉపాధ్యక్షులు సుదర్శన్, టీడీపీ యువనాయకుడు సతీష్ కుమార్‌లు పేర్కొన్నారు. మాజీ టీడీపీ ఇంచార్జీ కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు చంద్రబాబును విడుదల చేయాలని కోరుతూ, ఆదివారం అంబేద్కర్ సర్కిల్‌లో కళ్లకు గంతలు కట్టుకొని టీడీపీనాయకులు నిరసన వ్యక్తం చే శారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కక్ష్య సాధింపే లక్ష్యంగా అక్రమ కేసులతో ప్రశ్నించే గొంతులను అణచివేస్తున్న దుర్మార్గపు జగన్‌కు ప్రజలు గుణపాఠం చెప్పాలన్నారు. చంద్రబాబు తన పాలనలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లు ప్రారంభిస్తే సైకో జగన్ అధికారంలోకి వచ్చి స్కిల్ డెవలప్‌మెంట్‌ను చేసే విధ్వంసం పాలనను సాగిస్తున్నారు. టీడీపీ నాయకులు హుసేని, రాజు, గోపాల్, తెలుగు యువత నాయకులు రాఘవేంద్ర, ఫోటో వీరేష్, మహేష్, ఉపేంద్ర, మారేష్, సంజయ్, షారూఖ్, రామాంజి, లోకేష్,మనోహార్, హరి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా చింతా నాగేశ్వరరావు



నియామక పత్రం అందుకుంటున్న చింతా నాగేశ్వరరావు

**బండిఆత్మకూరు రూరల్, మేజర్‌న్యూస్ :** తొగటవీర క్షత్రీయ సంఘం రాష్ట ఉపాధ్యక్షుడుగా బండి ఆత్మకూరు గ్రామానికి చెందిన చింతా నాగేశ్వరావును నియమించారు. ఆదివారం గుంటూరులో జరిగిన రాష్ట్ర తొగట వీర క్షత్రీయ సంఘం కమిటి ఎన్నిక , రాష్ట్ర మహిళా కమిటిని ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా మండలానికి చెందిన చింతా నాగేశ్వరావును రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోడం వీరాంజనేయ ప్రసాద్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చింతా నాగేశ్వరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని తొగట వీర క్షత్రీయ కుల సంఘం అభివృద్ధికి పాటుపడతానని తనను ఎంపిక చేసినందుకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్షులతో పాటు తొగట వీర క్షత్రీయ సంఘం కుల గురువు శ్రీ దివ్య జ్ఞాననందగిరి స్వామి పాల్గొన్నారని వారు తెలిపారు.

# ముస్లింల స్మశాన వాటికలో నూతన బోరు ఏర్పాటు

## గడపగడపలో ప్రజలు చెప్పిన ప్రధాన సమస్యలకు పరిష్కారం
## పరిష్కరిస్తున్న మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి,వైస్ ఎంపీపీ ముత్తమ్మ, మాజీ ఎంపీటీసీ కేపీ.ఎల్లప్ప



**పెద్దకడబూరు మేజర్ న్యూస్ :** గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో బాగంగా పెద్దకడుబూరు మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామానికి చెందిన కొందరు ముస్లిం పెద్దలు తమ స్మశానవాటికకు మంచినీటి బోరు కావాలని గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించి నప్పుడు వారు తెలిపిన సమస్యను దృష్టిలో ఉంచుకొని ఆదివారం చిన్నతుంబళంలో స్మశాన వాటికకు,నీటి సమస్య లేకుండా నూతనమంచినీటి బోరు వేయించడం జరిగిందని వైస్ ఎంపీపీ ముత్తమ్మ. మాజీ ఎంపీటీసీ కేపీ.ఎల్లప్ప. ముస్లిం పెద్దలు గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్బంగావారుమాట్లాడుతూ చిన్నతుంబళంగ్రామంలో మంత్రాలయం నియోజవర్గ ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి. వైఎస్సార్సీపీ రాష్ట్ర యువ నాయకులు వై.ప్రదీప్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.పురుషోత్తం రెడ్డి,మండల కన్వీనర్ బి.రామ్మోహన్ రెడ్డి, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి సహాయ సహకారాలతోగ్రామంలో ఉన్న వైస్ ఎంపీపీ కే.ముత్తమ్మ. మాజీ ఎంపీటీసీ కేపీ.ఎల్లప్ప ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముస్లిం పెద్దలు కోరిన కోర్కెలు మేరకు గ్రామంలో కొత్తగా బోరు వేయడం జరిగిందనివారుతెలిపారు. సమస్యలను వెంటనే పరిస్కరిస్తునందుకు,గ్రామ ముస్లిం పెద్దలు హర్షం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు,మదిరి.రాముడు,హై స్కూల్ చైర్మన్ బొడ్డన్న, బ్రహ్మయ్య, మల్లయ్య,కే వీరేష్, కే.గంగాధర్, కే.రమేష్, నరసింహ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌ఎస్ రంగాపురంలో వైద్య శిబిరం విజయవంతం



**బేతంచెర్ల, మేజర్‌న్యూస్ :** బేతంచెర్ల మండల పరిధిలోని ఆర్ ఎస్ రంగాపురంలో గ్రామంలోని భవిత పబ్లిక్ స్కూల్ నందు కర్నూల్ ఆర్ ఆర్ హాస్పిటల్ వైద్యుల ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైనట్లు నిర్వాహకులు తెలిపారు. వైద్యశిబిరంలో సుమారు 500 మందికి ఒపి నిర్వహించినట్లు తెలిపారు. 10 మంది రోగులకు ఎండోస్కోపీ పరీక్షలు ,బి పి షుగర్,పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.సుమారు 30 మంది రోగులకు మొలలు, గడ్డలు,వరిబిజము,అపెండిక్స్, థైరాయిడ్ గడ్డలు ఉన్న రోగులకు కర్నూల్ ఆర్ ఆర్ హాస్పిటల్ కు పంపినట్లు తెలిపారు. వైద్య శిబిరంలో రోగులకు ప్రముఖ సర్జన్ డా.జి భాలమద్దయ్య, డా.బి.జి రాహుల్,న్యూరోపిజిసియన్ డా.రోహిత్ లు రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందచేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ నిర్వాహకులు ప్రభాకర్, శ్రీధర్, వెంకటేశ్వర్లు,హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా దస్తగిరి స్వామి ఉరుసు మహొత్సవం



**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ :** వెల్దుర్తి పట్టణంలోని రెండో వార్డ్ లో వెలసిన హజరత్ పెద్ద దస్తగిరి స్వామి దర్గాలో ఆదివారం ఉరుసు మహొత్సవం జలవాహిని నడుమ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ఈ కార్యక్రమాన్ని మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. పురుషుల భాగంగా రెండో రోజైన ఆదివారం దర్గా ఉరుసు నిర్వహించి ఫాతిహాలు నిర్వహించినట్లు వారు తెలిపారు. భర్తకు మధ్యాహ్నం రాత్రి సమయాల్లో అన్నదానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పురుషులు పురస్కరించుకొని చెక్కభజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సోమవారం మూడవరోజు కిస్తీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున భక్తాదులు ఈ కార్యక్రమానికి ఎక్కువ సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# పుస్తక పఠనంతోనే ప్రజ్ఞ, సృజన



**నంద్యాలటౌన్, మేజర్‌న్యూస్:** పుస్తక పఠనంతోనే ప్రజ్ఞ, సృజన, వివేకం కలుగుతాయని భాషోపాధ్యాయ సంస్థ రాష్ట్ర కార్యదర్శి కన్నయ్య పేర్కొన్నారు. ఆదివారం నంద్యాల పట్టణంలోని పింగళి సూరన శాఖా గ్రంథాలయానికి సంస్థ తరపున తెలుగు సాహిత్య పుస్తకాలను గ్రంథాలయ ఇన్చార్జి అధికారి శ్రీధర్ కు అందజేశారు . ఈ సందర్భంగా తెలుగు పండితులు అన్నెం శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ విజ్ఞాన నిలయాలైన పుస్తకాలు సమాజ ప్రగతికి రథచక్రాలై విజ్ఞాన వికాసపు వెలుగులను తరతరాలకు అందిస్తాయన్నారు.

# విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం 8న రాష్ట్ర విద్యాసంస్థల బంద్



సంఘీభావం తెలుపుతున్న విద్యార్థి యువజన నాయకులు

**ఆస్పరి, మేజర్‌న్యూస్ :** కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం 8న రాష్ట్ర విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని విద్యార్థి యువజన నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏఐవైఎఫ్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శులు ఈశ్వర్, రవి, శివ, రమేష్‌లు మాట్లాడుతూ, అనేక త్యాగాలతో విద్యార్థి యువజన నాయకులు 32మంది ప్రాణ త్యాగాలతో ఏర్పాటైన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణకు పూనుకోవడాన్ని నిరసిస్తూ, జరుగుతున్న పోరాటం నవంబర్ 8 నాటికి వెయ్యి రోజులవుతున్న సందర్భంగా వామపక్ష యువజన సంఘాల ప్రత్యక్ష ఆందోళనలో పాల్గొనడంతోపాటు 8న రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చారు. లాభాలు వస్తున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కేంద్రప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలని ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 8న రాష్ట్ర వ్యాప్తంగా కేజీ టూ పీజీ వరకు జరిగే విద్యాసంస్థల బంద్‌కు ప్రతి ఒక్కరు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు లక్ష్మన్న, విద్యార్థి యువజన సంఘాల నాయకులు నవీన్, రామకృష్ణ, ప్రకాష్, తాయప్ప, జస్వంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ జేఏసి ఆధ్వర్యంలో ధర్నా



బస్టాండ్‌లో ధర్నా నిర్వహిస్తున్న డోన్ ఆర్టీసి జేఏసి నాయకులు

**డోన్, మేజర్‌న్యూస్ :** గత రెండు రోజులు క్రితం నెల్లూరు ఆర్టీసి డ్రైవర్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ ఆదివారం డోన్ ఆర్టీసి జేఏసి ఆధ్వర్యంలో ఆర్టీసి బస్టాండ్ నందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్యాయంగా ఆర్టీసి డ్రైవర్‌ను దారుణంగా కొట్టారని, ఆర్టీసి డ్రైవర్‌పై దాడిచేసిన వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కాలుష్యం, కల్మషం లేనివే క్రీడలు

## – మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్



**కర్నూలుస్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** కులమత బేధాలు కాలుష్యం, కల్మషం లేనివే క్రీడలని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు.ఆదివారం నగరంలోని పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో జిల్లా స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ ఎంపిక పోటీలను రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేశ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిభగల యువ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు టీజీవి సంస్థలు నిరంతరం కృషి చేస్తున్నాయని అన్నారు.క్రీడా రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వాలు సరైన చర్యలు తీసుకోవడం లేదన్నారు.కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో క్రీడల అభివృద్ధికి ప్రతి మండలానికి ఒక స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మించాలని తాను ప్రతిపాదించానాని టీజీ వెంకటేష్ తెలిపారు.అందులో భాగంగా చాలా ప్రాంతాల్లో ఇండోర్ స్టేడియాలు వెలిసాయని, వీటివల్ల గ్రామీణ క్రీడాకారులకు ఎంతగానో ఉపయోగముందన్నారు. తమ వంతుగా క్రీడల అభివృద్ధి కోసం టీజీవి సంస్థల ఆధ్వర్యంలో అనేక మౌలిక సదుపాయాలను కల్పించామన్నారు. క్రీడాకారులు తాము ఎంచుకున్న క్రీడలలో రాణించాలంటే క్రమశిక్షణతో సాధన చేసి ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలన్నారు. డిసెంబర్ 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు చిత్తూరు జిల్లాలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా క్రీడాకారులు పాల్గొని అధిక సంఖ్యలో పథకాలు తీసుకురావాలని టీజీ ఆకాంక్షించారు. నేటి యువతరం క్రీడాకారులకు మాస్టర్ అథెటిక్స్ క్రీడాకారులు ఎంతో ఆదర్శంగా నిలవడం గర్వకారణం అని టీజీ వెంకటేష్ అన్నారు. అనంతరం పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జివి మోహన్ కుమార్ మాట్లాడుతూ అంకితభావంతో క్రీడాకారులు సాధన చేసి లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. అనంతరం ఆదోని నుంచి అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన జిల్లా క్రీడాకారులను రాజ్యసభ మాజీ సభ్యులు డీజే ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాండురంగా రెడ్డి,జిల్లా కార్యదర్శి రవికుమార్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు,కృష్ణ ప్రసాద్, నరసయ్య, శ్రీనివాసరావు, నౌషాద్, పాల్గొన్నారు.

# కంపు కొడుతున్న కాలనీ

## – అవస్థలో కాలనీవాసులు

## – పట్టించుకోని గ్రామ పంచాయతీ అధికారులు

**పత్తికొండ టౌన్, మేజర్‌న్యూస్ :** స్థానిక పట్టణంలోని మద్దిగే రిలో గత కొన్ని రోజులుగా మురికి కాల్వ పొంగి పొర్లుతుండడంతో మద్దిగేరి కాలనీ కంపుకు నిలయంగా మారింది. పేరుకు మేజర్ గ్రామ పంచాయతీ అయిన పట్టణంలో గ్రామ పంచాయతీ అధికారి ఏమాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు పలు విమర్శలు గుప్పిస్తున్నారు. కాలనీలో మురికినీరు పొంగి పొర్లుతుండడంతో దుర్వాసనతో ముక్కుమూసుకొని వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని వాపోయారు. ఈ విషయంపై కాలనీ వాసులు పంచాయతీ అధికారులకు సమాచారం ఇచ్చినా ఏలాంటి ప్రయోజనం లేకపోవడం విచారకరం. పల్లెలు పట్టణాలతోపాటు ప్రతి కాలనీలు శుభ్రత, పరిశుభ్రత పాటించాలని పై స్థాయి అధికారులు ఆదేశాలు జారీ చేస్తున్నా, క్షేత్రస్థాయిలో అధికారులు గాలికొదిలేస్తున్నారని కాలనీవాసులు ఆరోపించారు. ఆ కాలనీలో అడుగు వేసి అడుగు పెట్టలేని దుస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికే కాలనీవాసులు జ్వరాలతో అవస్థలు పడుతున్నారన్నారు. మురికి పొంగిపొర్లుతుండడంతో దుర్వాసనతోపాటు పందుల సంచారం అధికం కావడంతో ఏలాంటి రోగాలు వ్యాప్తి చెందుతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది డ్రైనేజీలో పేర్కొనిపోయిన వ్యర్థాన్ని తొలగించడం వల్లే ఈ పరిస్థితికి కారణమని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆ కాలనీ కంపు కొడుతుండడంతో ప్రజలు అనేక అవస్థలు ఏదుర్కొంటున్న గ్రామ పంచాయతీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కాలనీ వాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.



కంపు కొడుతున్న మురికి కాల్వ

# రూ.1.25 కోట్లతో షాదిఖానాకు భూమి పూజ



భూమిపూజ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్లలో నూతన షాదిఖానా నిర్మాణానికి రూ. 1.25 కోట్లతో ఆదివారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ముస్లింల అభివృద్ధికి తమ ప్రభుత్వం ఎంతో పెద్దపీత వేస్తుందన్నారు. వక్ఫ్‌బోర్డు నిధుల నుండి ఈ పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. వైయస్ఆర్ ముస్లింల అభివృద్ధికి 4శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగిందన్నారు. ముస్లింల అభివృద్దే ద్యేయంగా మన ప్రభుత్వం చేస్తుందన్నారు. కోవెలకుంట్లలోని జియో ఫైబర్ నెట్ సెంటర్‌ను, లింగాల గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు ఐక్యంగా ఉండి గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్‌సిపి నాయకులు కర్ర హర్షవర్ధన్‌రెడ్డి, గిరిజ హర్షవర్ధన్ రెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ బీవి నాగార్జున రెడ్డి, సర్పంచ్ మెట్ల సరళ, ఉప సర్పంచ్ బీసీఆర్ సూర్యనారాయణ రెడ్డి, తదితర నాయకులు, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసమే

# గడప గడపకు మన ప్రభుత్వం



ప్రజా సమస్యలు తెలుసుకుంటన్న ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల

**చాగలమర్రి, మేజర్‌న్యూస్ :** ప్రజల సమస్యలను తెలుసుకునేందుకే గడప గడపకు వస్తున్నామని ఆళ్లగడ్డ శాసనసభ్యులు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గంగుల బిజేంద్రారెడ్డి తెలిపారు. మండలంలోని శెట్టివీడు సచివాలయ పరిధిలోని కదిరీపురం, కదిరీపురం తాండ, చింతలచెరువు పంచాయితీ పరిధిలోని మూడు రాళ్ల పల్లె, గ్రామాలలోని సర్పంచ్‌లు లక్ష్మిదేవి, లక్ష్మీబాయి, ఎంపీటిసి ఎద్దుల రాజేశ్వరి, ఎంపిపి వీరభద్రుడు, మండల కన్వీనర్ కుమార్ రెడ్డిల ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ శాసన సభ్యులు గంగుల బిజేంద్రా రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత శాఖాధికారులకు ఆదేశించారు. అనంతరం గ్రామంలో నిర్మించిన సిసి రోడ్డును ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సుదర్శన్ రెడ్డి, ఎద్దుల లక్ష్మిరెడ్డి, చంద్రమౌళి రెడ్డి, ప్రసాద్ రెడ్డి, జమాల్, నరసింహుడు, రాజేష్, మార్తయ్య, వెంకటేశ్వర రెడ్డి, ప్రసాద్, సుమన్, ఎంపిడిఓ మహబూబ్ దౌలా, మండల విస్తరణ అధికారి సుదర్శన్ రావు, ఎంఈఓ అనురాధ, ఏఈలు జగ్గయ్య, కొండారెడ్డి, షాజహాన్, పంచాయితి కార్యద ర్శులు స్వప్న, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆ తల్లికి వందనం...

- ఆ తల్లిలో విజయ దరహాసం... కష్టాలను ఓడించిన ఆ నలుగురు
- విజయలక్ష్మికి ఆ నలుగురి సొంతం
- ప్రభుత్వ బ్యాంకు కొలువుల్లో ఆ నలుగురు



తల్లితో కలిసి విజయదరహాసంతో కూతుళ్లు

**నంద్యాలకల్చరల్, మేజర్‌న్యూస్ :** కష్టాలంటే ఏమిటో ఆ నలుగురికి తెలుసు...తండ్రి లేకున్నా తల్లి చాటున ఎంతో వినయవిధేయతలతో కష్టాలను ఓర్చుకుంటూ తల్లి ఏమి చెబితే అది వింటూ అందరికీ ఆదర్శంగా నిలిచారు ఆ నలుగురు అక్కాచెల్లెళ్లు. ప్రస్తుత పరిస్థితుల్లో భర్త తోడు లేకున్నా తన బిడ్డలకు ఏ లోటు రాకుండా అల్లారుముద్దుగా వారి ఆలనాపాలనా చూసుకుంటూ నలుగురు ఆడబిడ్డలకు ఎంతో ఓర్పు, సహనం నేర్పుతూ కష్టాలు తెలియకుండా తాను కష్టపడి బిడ్డలకు చదువు నేర్పింది ఆ తల్లి మేరమ్మ. వివరాల్లోకి వెళితే నంద్యాలలో శ్యామ్‌నగర్‌లో నివాసం ఉంటున్న మూరతోటి దేవదానం, మేరమ్మ దంపతులకు నలుగురు ఆడపిల్లల సంతానం. దేవదానం విజయడెయిరీలో పనిచేస్తూ తన బిడ్డలను చదివించుకుంటున్న తరుణంలో విధి ఒక్కసారిగా వారిపై కాటువేసింది. దేవదానం ఒక రోడ్డు ప్రమాదంలో 24ఏళ్ళ క్రితం మృతి చెందారు. అయితే మేరమ్మ కుంగిపోకుండా తన నలుగురు ఆడపిల్లలకు అన్నీ తానై తండ్రిలేని లోటు రానివ్వకుండా పిల్లలందరికీ డిగ్రీ వరకు చదివించి అందరికీ పలు ప్రభుత్వ బ్యాంకు కొలువల్లో ఉద్యోగాలు వచ్చే విధంగా తనవంతుగా శ్రమించింది. మేరమ్మకు మొదటి కూతురు క్రాంతికళ, రెండో కూతురు ప్రియలత, మూడో కూతురు స్వప్న, నాలుగో కూతురు పుష్పలతలు. ఎంతో క్రమశిక్షణతో తల్లికి గురువులకు, పెద్దలకు లోబడి వారు సూచించిన విధంగా నడుకుంటూ బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు వెళ్లడం అందరికీ ఆదర్శంగా నిలిచారు ఆ అక్కా చెల్లెళ్లు. వారి మాటల్లో చిన్నప్పటి నుంచి తల్లి మేరమ్మ అడుగు జాడల్లో నడుచుకుంటూ తాము కష్టపడి చదివామని తమ కుటుంబం అనాదరణకు గురైనా ఎన్నో కష్టాలకు ఓర్చి బ్యాంకు కోచింగ్ తీసుకుని తాము అందరమూ ఒకే మాట మీద ఉండి ముగ్గురం అసిస్టెంట్ మేనేజర్ స్థాయిలో ఉండగా ఒకరు క్లర్క్ స్థాయిలో ఉద్యోగాలు సంపాదించడం తల్లి చలవేనని వారు ఆ తల్లికి వందనాలు తెలిపారు.



అక్కాచెల్లెళ్లను అభినందిస్తున్న బీటీఎఫ్ అధ్యక్షులు సతీష్‌కుమార్

**మొదటి కూతురు క్రాంతికళ :** అమ్మ అడుగు జాడల్లో నడుచుకుంటూ బిఎస్సీ బిఎడ్ చదివి 2015లో బ్యాంక్ ఆఫ్ బరోడాలో అసిస్టెంట్ మేనేజర్‌గా ఉద్యోగం సంపాదించా. ప్రస్తుతం చెన్నయ్‌లో పనిచేస్తున్నాను.



క్రాంతికళ

**రెండో కూతురు ప్రియలత :** బిఎస్సీ చదివి 2017లో కెడిసీసీ బ్యాంకులో అసిస్టెంట్ మేనేజర్‌గా ఉద్యోగం సంపాదించాను. ప్రస్తుతం శిరివెళ్ళ కెడిసీసీ బ్యాంకులో పనిచేస్తున్నాను.



ప్రియలత

**మూడో కూతురు స్వప్న :** బిఎస్సీ చదివి 2023లో సప్తగిరి గ్రామీణ బ్యాంకులో అసిస్టెంట్ మేనేజర్‌గా ఉద్యోగం సంపాదించా. ప్రస్తుతం మదనపల్లెలో పనిచేస్తున్నాను.



స్వప్న

**నాలుగో కూతురు పుష్ప:** బిఎస్సీ చదివి 2023లో కెడిసిసి బ్యాంకులో క్లర్క్‌గా ఉద్యోగం సంపాదించా. ప్రస్తుతం కోవెలకుంట్లలో పనిచేస్తున్నాను.



పుష్ప

**బీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సతీష్‌కుమార్ అభినందన :** ఆ నలుగురిని ఎంతో కష్టపడి పైకి వచ్చిన విధానం చూస్తుంటే ఆ తల్లి పడిన కష్టాలు చూస్తే అందరికీ తెలుస్తుందని ఎంతో శ్రమతో వారిని పెంచి పెద్దచేసిన మేరమ్మ నిజంగా ధన్యురాలని అన్నారు. తల్లిదండ్రుల పేరును నిలబెట్టి యువతకు ఆదర్శంగా ఆ అక్కాచెల్లెళ్లు నిలిచారని వారిని అభినందించారు. చక్కటి క్రమశిక్షణ కలిగి బ్యాంకు ఉద్యోగాలు పొందిన వారికి షీల్డ్స్ బహుకరించి అభినందించారు. ప్రస్తుత సమాజంలో చాలా మంది విద్యార్థులు కళాశాలల్లో ఒత్తిడిని తట్టుకోలేక ఆవేశాలకు లోనై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఇది మంచిది కాదని, కష్టాలకు ఎదురొడ్డి తమ ప్రతిభాపాటవాలను మెరుగుపరుచుకుంటూ ప్రతిఒక్కరూ తమ కుటుంబ సమస్యలకు తలొగ్గకుండా పోరాడి గెలచాలని యవతకు పిలుపునిచ్చారు. అప్పుడే విజయలక్ష్మి మిమ్మలను వరిస్తుందన్నారు.